సోమవారం
29-4-2024
సంపుటి : 20 సంచిక : 228
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఒడిషాలో బీజేడీతో బీజేపీ లాలూచీ



### కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** ఒడిషాలో బీజేడీ, బీజేపీలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్రపారాలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ బీజేపీ, బీజేడీ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇక్కడ బీజేపీ, బీజేడీలు పెండ్లి చేసుకున్నాయని ప్రజలను లూటీ చేయడంలో ఇరు పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. ➢ 2వ పేజిలో..



## శెభాష్ సాయిచరణ్...

### సాహస బాలునికి సీఎం రేవంత్ సన్మానం

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా నందిగామలోని అలెన్ హెూమియో అండ్ హెర్బల్ ఫార్మా కంపెనీలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో.. సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలు ప్రదర్శించిన బాలున్ని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు. అగ్ని ప్రమాదం సమయంలో విద్యార్థి సాయిచరణ్ ప్రదర్శించిన తెగింపు, ధైర్య సాహసాల గురించి తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. పిల్లాడి కుటుంబాన్ని తన నివాసానికి పిలిపించుకుని మరీ అభినందించారు. బాలుడి సాహసాన్ని మెచ్చుకున్న రేవంత్ రెడ్డి..

➢ మిగతా 2వ పేజిలో..

## శంషాబాద్ విమానాశ్రయంలో చిరుత కలకలం




### కాంగ్రెస్‌కు సంజీవనిలా

# నిషేధిత పీఎఫ్ఐ

- నవాబులు, నిజాంలపై ఈగ కూడా వాలనీయరు
- రాహుల్ గాంధీపై విరుచుకుపడ్డ ప్రధాన మంత్రి
- రాజకీయ లబ్ధి కోసం పీఎఫ్ఐకి కొమ్ముకాస్తున్న కాంగ్రెస్
- కర్ణాటకలోని బెళగవిలో ఎన్నికల ర్యాలీలో మోదీ



**కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ యువరాజు (రాహుల్) దేశాన్నేలిన రాజులు, మహారాజులను అగౌరపరుస్తూ, నవాబులు, నిజాంలు, బాద్‌షాలపై అకృత్యాలపై మాత్రం నోరు మెదపరని విమర్శించారు. అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్‌ను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ విమర్శించిన పాపన పోలేదని అన్నారు.**



**బెళగవి:** కర్ణాటకలోని బెళగవిలో ఆదివారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, ఇండియానేలిన రాజులు అకృత్యాలు చేసి పేద ప్రజల ఆస్తులు కొల్లగొట్టారని కాంగ్రెస్ షెహజాదా (రాహుల్) చెబుతుంటారని, సుపరిపాలన, దేశభక్తికి ప్రతీకలైన ఛత్రపతి శివాజీ మహరాజ్, రాణి చిన్నమ్మ వంటి గొప్ప యోధులను విమర్శిస్తుంటారని అన్నారు. మనమంతా గర్వించే మైసూరు రాజకుటుంబం సేవలు షెహజాదాకు తెలియవా? అని ప్రధాని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటకలో జరిగిన ర్యాలీలో ప్రజల భూములను రాజులు, పాలకులు లాక్కున్నారని, దేశానికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాన్ని తీసుకువచ్చి రాజ్యాంగాన్ని అమలు చేసిన కాంగ్రెస్ పార్టీనే వీటిని అడ్డుకుందని చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై మోదీ బెళగవి ప్రసంగంలో తూర్పారబడుతూ, కేవలం ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ షెహజాదా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. వేలాది హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసిన ఔరంగజేబ్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాదని ఎద్దేవా చేశారు. మన పర్యాటక స్థలాలను ధ్వంసం చేసి, సంపదను దోచుకుని, ప్రజలను, గోవులను చంపిన వారిపై గొంతు పెగలదని అన్నారు. బనారస్ హిందూ యూనివర్శిటీకి ఏర్పాటు చేసేందుకు బెనారస్ రాజు సాయం ➢ 2వ పేజిలో..



తెలుగు రాష్ట్రాలకు రెడ్ వార్నింగ్ ఇచ్చిన వాతావరణశాఖ. మరో 3 రోజులపాటు ఎండలు మండిపోతున్నాయని హెచ్చరించిన ఐఎండీ..

## డేంజర్... బీ కేర్‌ఫుల్!

- తెలంగాణ, ఏపీలో హీట్‌వేవ్ వార్నింగ్
- బయటకు రాకుండా ఉంటేనే బెటర్
- 8 జిల్లాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు..
- అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 45.4 డిగ్రీలు..!

2

**ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని విపత్తుల సంస్థ అధికారులు సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.**

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** తెలంగాణ, ఏపీ: డేంజర్.. డేంజర్..! మీరు ఇళ్ల నుంచి బయటికి వెళ్తున్నారా? బీ కేర్‌ఫుల్!. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి కాలు బయటపెట్టకండి. ఎందుకంటే, తెలుగురాష్ట్రాలకు రెడ్ వార్నింగ్ ఇచ్చింది వాతావరణశాఖ. మరో 3 రోజులపాటు ఎండలు మండిపోతున్నాయని హెచ్చరించింది ఐఎండీ.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ వేడికి జనాలు ఒక్కరి బిక్కిరి అవుతున్నారు. ఏప్రిల్ నెల నుంచి కొన్ని జిల్లాల్లో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తీవ్రమైన ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది. దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. శుక్రవారం దాదాపు 8

## రూ.600కోట్ల డ్రగ్స్ సీజ్

14 మంది పాకిస్థానీయుల అరెస్టు



2

## ప్రజలు ఆశీర్వదిస్తే ప్రశ్నించే గొంతుకవుతా

- కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలకు మోసం చేసింది
- రిజర్వేషన్లు కేవలం వివేక్ కుటుంబానికేనా?
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 నినాదం న్యూస్ : కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే



2

## అకస్మాత్తుగా ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ రాజీనామా..

ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తును వ్యతిరేకిస్తూ అర్విందర్ సింగ్ రాజీనామా



2



4

## మణిపూర్‌లో ఉగ్ర దాడి

- ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం

....మణిపూర్‌లో హింస చల్లారడం లేదు. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో ఆదివారం ఉదయం కుకీ, మెయిటీ కమ్యూనిటీల మళ్లీ కుల వివాదం రాజుకుంది.



2

## బీజేపీ రిజర్వేషన్లను తొలగించదు

- ఇండియా కూటమి గెలిస్తే ప్రధాని ఎవరు
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

రిజర్వేషన్లను తొలగించేది లేదని బీజేపీ స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీల రిజర్వేషన్లను బీజేపీ తొలగించదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. ఇది మోడీ హామీ అని చెప్పారు

### రాముడు అందరివాడు...

## మనమూ జైశ్రీరాం అందాం

**మనం సైతం జై శ్రీరామ్ అందామని.. శ్రీరామచంద్రుడు అందరివాడని.. బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు.**

### బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదు

- మనల్ని ప్రజలు ఓడించలేదు. మనల్ని మనమే ఓడించుకున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



**వేములవాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, డీలిమిటేషన్‌లో అన్యాయం జరగ వద్దు అంటే అడ్డుకునే శక్తి కేవలం గులాబీ కండువాకే ఉందన్నారు. 2014లో బడే భాయ్.. 2024లో చోటా భాయ్ మోసం చేశారన్నారు. రూ.30లక్షల కోట్లు రోడ్ సెస్ పేరిట వసూలు చేసి అందులో సగం సొమ్ముతో ➢ 2వ పేజిలో..

## కాంగ్రెస్‌పై కోపంతో బీజేపీకి ఓటేస్తే..! నీళ్లు లేని బావిలో దూకినట్టే

- కేసీఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్‌కు గజగజ వణుకు
- అమరవీరుల స్థూపం దగ్గరికి రమ్మంటే తోక ముడిచిన రేవంత్
- వడ్లలో తరుగు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లలో తరుగు పెట్టాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు



**మెదక్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** మెదక్ జిల్లా చిన్నశంకరంపేటలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎన్నికల ➢ 2వ పేజిలో..

## అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ మార్ఫింగ్ చేసింది

### రేవంత్.. నీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయ్ : కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** సిద్దిపేటలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు మార్ఫింగ్ చేశారని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్య క్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నాడు కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... అమిత్ షా వ్యాఖ్య లను మార్ఫింగ్ చేయడంపై కేసు పెట్టామని ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇది ఆషామాషీ కేసు కాదని అన్నారు. 'రేవంత్.. నీకు నిజంగా 2

**తెలంగాణలో ఈఎస్ఐ ఆస్పత్రుల పరిస్థితి రోజు రోజుకు మరీ అధ్వాన్నంగా మారుతోంది. ఈఎస్ఐ ఆస్పత్రులకు కార్మికులు రకరకాల అనారోగ్య సమస్యలతో పెద్ద ఎత్తున వస్తుండగా.. వైద్య సిబ్బంది సరిగ్గా లేకపోవటం, సదుపాయాలూ అంతంతమాత్రమే ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సరే.. రోజంతా లైన్లలో వేచి ఉండి.. ఇబ్బందులన్నింటికీ ఓర్చుకుని వైద్యులకు చూపించుకుంటే.. వాళ్లు రాసిన మందులు తీసుకునేందుకు డిస్పెన్సరీకి వెళ్తే.. రాసిన మందుల్లో ఒకటీ అర అక్కడ దొరికితే.. సగానికి ఎక్కువ బయటే కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ.. ఇప్పుడు ఏకంగా డిస్పెన్సరీలకే తాళాలు వేయటం గమనార్హం.**

## ఈఎస్ఐకి ఏమైంది?

- మూతపడుతున్న ఈఎస్ఐ డిస్పెన్సరీలు..
- రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 9 డిస్పెన్సరీలకు తాళాలు
- మందుల కొరతే కాదు, కిరాయిలు కట్టలేని దుస్థితి..!



**హైదరాబాద్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** చిరుద్యోగులు, కార్మికులకు ఉచితంగా మందులు, వైద్య సేవలు అందించే డిస్పెన్సరీలు తాళాలతో దర్శనమిస్తున్నాయి. మందుల కొరతకు తోడు అద్దె బకాయిలు కూడా తోడవటంతో ఇప్పటికే కొన్ని డిస్పెన్సరీలు మూతపడగా.. త్వరలో మరికొన్ని కూడా మూత పడనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా డిస్పెన్సరీలు 2.10 కోట్ల రూపాయల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. సాధారణంగా.. కార్మికులు, చిరుద్యోగులు ఎవరైనా డిస్పెన్సరీల్లో ఉండే డ్యూటీ డాక్టర్ రాసిస్తేనే.. మెయిన్ ఆస్పత్రికి వెళ్లాల్సి ఉంటుంది. డైరెక్టుగా వెళ్తే పని కాదు. ఈ లిటికేషన్‌తో.. వైద్య సేవలు అందక కార్మికులు అల్లాడుతున్నారు. అయితే.. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 9 డిస్పెన్సరీలకు తాళాలు పడినట్టు తెలుస్తోంది. ముందు ముందు మిగతా డిస్పెన్సరీలు కూడా మూతపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అద్దె చెల్లించకపోవడం వల్లే ఎక్కడికక్కడ తాళాలు వేస్తున్నారు భవన యజమానులు. ఈ క్రమంలోనే జహీరాబాద్, తూప్రాన్, నల్గొండతో పాటు 9 డిస్పెన్సరీలకు తాళాలు వేశారు యజమానులు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల రూపాయలకు పైగా అద్దె బకాయిలు ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం ఈఎస్ఐ ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లో 1,55,525 ఈఎస్ఐ కార్డు దారులు ఉండగా.. 17 డిస్పెన్సరీలు ఉన్నాయి. వీటిలో రోజుకు ఒక్కో డిస్పెన్సరీకి 200 మందికి ➢ 2వ పేజిలో..

# డేంజర్.. బీ కేర్‌ఫుల్!

జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటింది. గత పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారంలో ఒకేసారి ఇన్ని కేంద్రాల్లో ఈస్థాయి ఎండలు చూడటం ఇదే తొలిసారి. 45 డిగ్రీలు దాటిన కరీంనగర్, ములుగు, నల్గొండ, జగిత్యాల, యాదాద్రి, వరంగల్, వనపర్తి జిల్లాలకు రెడ్ వార్నింగ్ జారీ చేసింది వాతావరణశాఖ. జమ్మికుంట–45.6, మంథని–45.2, నిడదమానురు–45.2, కోల్వాయి–45.1, మాదుగలపల్లి–45.1, మర్యాల–45.1, వీణవంక–45.1, వెల్గటూరు–45.1, భద్రాచలం–44, హైదరాబాద్–42 గా నమోదైంది.. తెలంగాణలో మరో మూడు రోజులపాటు ఎండలు మండిపోనున్నాయి. వృద్ధులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. వీలయినంతవరకూ ఓర్ఎస్, చలువ చేసే ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఏపీలోనూ భానుడి భగభగలు.. ఏపీలోనూ భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతోంది. ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పులతో జనం అల్లాడిపోతున్నారు. ఇవాళ 58 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 148 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది.

శ్రీకాకుళంలో 17 మండలాల్లో తీవ్ర వడగాల్పులు ఇక నిన్న ఏపీలోని నంద్యాలజిల్లా చాగలమర్రిలో 45.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. తిరుపతిజిల్లా రేణిగుంటలో 45.7, కడపజిల్లా ఖాజీపేట, పార్వతీపురమన్యం జిల్లా సాలూరులో 45.7, విజయనగరంజిల్లా గజపతినగరం, కర్నూలుజిల్లా కోడుమూరులో 44.8, అనంతపురంజిల్లా తాడిపత్రిలో 44.4, పల్నాడుజిల్లా మాచెర్లలో 44.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని విపత్తుల సంస్థ అధికారులు సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## కాంగ్రెస్‌పై కోపంతో బీజేపీకి ఓటేస్తే..!

# నీళ్లు లేని బావిలో దూకినట్టే

ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్ వాళ్లు గజగజ వణుకుతున్నారని అన్నారు. ఢిల్లీకి వెళ్లి మోడీతో రేవంత్ రెడ్డి ములాఖత్ అయ్యాడని తెలిపారు. నాలుగున్నర నెలల కాంగ్రెస్ పాలనలో తిట్లు లేకపోతే దేవుని మీద ఒట్టు అని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని తాను చెప్పానని.. అమరవీరుల స్తూపం దగ్గరికి రమ్మంటే తోక ముడిచి రేవంత్ రాలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పై కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డ పరిస్థితి అవుతుందని విమర్శించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లు అరచేతిలో వైకుంఠం చూపించి గెలిచారని వ్యాఖ్యానించారు. మరోవైపు.. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌కి నమ్మి ఓటేస్తే నీళ్లు లేని బావిలో దూకినట్టేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాళ్లు గ్రామాల్లో ప్రచారానికి వస్తే తరిమికొట్టండని సూచించారు. వడ్లలో తరుగు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లలో తరుగు పెట్టాలన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బావి దగ్గర 24 గంటల కరెంట్ వస్తే, కాంగ్రెస్ వచ్చాక 14 గంటలు వస్తుందని హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో మోటార్లు కాలిపోతున్నా యన్నారు. పదేళ్లు ఢిల్లీలో ఉన్న బీజేపీ తెలంగాణకి ఏం చేసిందని ప్రశ్నించారు. బీజేపీ హయాంలో గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఆరోపించారు. 4 వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి.. రానోళ్లు బీఆర్ఎస్ కి ఓటెయ్యండని అన్నారు. మహాలక్ష్మి పథకం అని మహిళల్ని మోసం చేశారని హరీష్ రావు పేర్కొన్నారు.

# ఈఎస్ఐకి ఏమైంది ?

పైగా కార్మికులు చికిత్సకు వస్తుంటారు. అనారోగ్య సమస్యలతో ఇక్కడి కొచ్చే కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇస్తుంటారు. స్థానికంగా చికిత్స అందని రోగులను వరంగల్, హైదరాబాద్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తారు. స్థానిక డిస్పెన్సరీలతో పాటు వరంగల్, హైదరాబాద్ ఆస్పత్రుల్లో సైతం పూర్తి స్థాయి వైద్య పరీక్షలు, చికిత్సలు, మందులు ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది అద్దె బకాయిలతో మూతపడుతున్న ఈఎస్ఐ డిస్పెన్సరీలు... రాష్ట్రంలో ఫ్యాక్టరీలు, ఇతర ప్రైవేటు సంస్థల్లో పనిచేసే నెల ఆదాయం రూ.21వేల లోపు ఉన్న కార్మికులంతా ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు. కార్మికుడికి చెల్లించే జీతం నుంచి 0.75 శాతం కార్మికుడి వాటాగా చెల్లించాలి. పనిచేసే కంపెనీ యాజమాన్యం వారు 3.25 శాతం ఈఎస్ఐకి చెల్లిస్తుంది. కార్మికులకు వైద్య సేవల కోసం రాష్ట్రవ్యాప్తంగా 71 ఈఎస్ఐ డిస్పెన్సరీలుండగా వాటిలో 57 అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. డిస్పెన్సరీలకు అద్దె చెల్లించక పోవడంతో ఇప్పటికే 9 డిస్పెన్సరీ కేంద్రాలకు తాళాలు పడ్డాయి. త్వరలోనే మరికొన్ని మూతపడే పరిస్థితి వచ్చింది. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఈఎస్ఐ డిస్పెన్సరీలకు అద్దెలు సకాలంలో చెల్లించడం లేదు. కొన్నింటికి రెండేళ్లుగా, మరి కొన్నింటికి ఏడాదిగా, నెలలుగా అద్దెలు పెండింగ్‌లో ఉండటంతో యజమానులు ఏం చేయలేక డైరెక్టుగా తాళాలు వేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని తార్నాక, మేడ్చల్, శామీర్‌పేట, బొల్లారం, ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ, బీబీనగర్ డిస్పెన్సరీలకు తాళాలు వేశారు. ప్రస్తుతం 57 డిస్పెన్సరీలకు సంబంధించిన అద్దెలు సుమారు రూ.2.10 కోట్ల వరకు పెండింగ్ లో ఉన్నాయి. ఇందులో రూ.1.25 కోట్లకు సంబంధించి బిల్లులు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం. మిర్యాలగూడలోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి రెండేళ్లకు పైగా పెద్దబకాయలు ఉన్నాయని, దీంతో డిస్పెన్సరీకి తాళం వేశానని భవన యజమాని చెబుతున్నారు. అద్దె బకాయలు చెల్లించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని భవన యజమానులు చెబుతున్నారు.

# నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** కరీంనగర్ ఎంపిగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యమని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అరోపించారు. ఆదివారం భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్పై బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ స్థాయి మలిచి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని నియోజకవర్గంలో జెఏసి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నారని అన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి వివిధ సంఘాలకు చెందిన నాయకులు ఉద్యమాలు చేస్తుంటే జాయింట్ యాక్షన్ కాంగ్రెస్ అనడం ఏంటని ప్రశ్నించారు. బిజెపి నాయకులు దేవుని పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని, రాముడు అందరివాడని గుర్తుంచుకోవాలన్నారు. స్థాయి మంచి విమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల మురళి, గజ్జల రమేష్, కుమారస్వామి, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో చిరుత కలకలం

**హైదరాబాద్ ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)** :శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో చిరుత సంచారం కలకలం సృష్టిస్తోంది. ఆదివారం తెల్లవారుజామున విమానాశ్రయం పెట్రోలింగ్ సిబ్బంది రన్‌వేపై చిరుతను గుర్తించారు. అవిమానాశ్రయ పరిసరాల్లో చిరుతపులి సంచరిస్తోందనే సమాచారాన్ని ఎయిర్ పోర్ట్ సిబ్బంది.. అటవీశాఖ అధికారులకు అందించారు. విమానాశ్రయం వద్దకు చేరుకున్న వన్యప్రాణి విభాగం సిబ్బంది, జూ అధికారులు చిరుత కోసం పరిసర ప్రాంతాలు గాలింపు చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి వద్ద ఎయిర్ పోర్ట్ ప్రహారీ నుంచి చిరుత దూకిందని తెలిసింది. దీంతో చిరుతతోపాటు రెండు చిరుత పిల్లలు కూడా ఉన్నట్లు సమాచారం.

ఎయిర్ పోర్ట్ ప్రహారీ దూకుతుండగా ఫెన్సింగ్ వైర్లకు చిరుత తగలడంతో ఎయిర్ పోర్ట్ కంట్రోల్ రూంలో అలారం మోగింది. దీంతో కంట్రోల్ రూం సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. సీసీ కెమెరాలను పరిశీలించడంతో చిరుత సంచరించినట్లు గుర్తించారు. చిరుతతోపాటు రెండు చిరుత పిల్లలు కూడా ఉన్నట్లు అక్కడి కెమెరాల్లో రికార్డయ్యింది. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని చిరుతను బంధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. చిరుతలను బంధించేందుకు బోన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు మూట్కడేళ్ల క్రితం కూడా ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఓ చిరుత విమానాశ్రయం గోడ దూకినట్లు సీసీ కెమెరాల్లో రికార్డైంది. తాజాగా, మరోసారి చిరుత సంచారంతో విమానాశ్రయ సిబ్బందితోపాటు స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

# అకస్మాత్తుగా ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ రాజీనామా..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** సార్వత్రిక ఎన్నికల వేళ మరో షాకింగ్ పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ చీఫ్ అర్విందర్ సింగ్ లవ్లీ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను పార్టీ పెద్దలకు అందజేశారు. ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తును వ్యతిరేకిస్తూ అర్విందర్ సింగ్ రాజీనామా చేశారు. ఈవిషయాన్ని ఆయన తన రాజీనామా లేఖలోనూ ప్రస్తావించారు. ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తును కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ విభాగం వ్యతిరేకించినప్పటికీ .. అధిష్టానం అదేం పట్టించుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని అర్విందర్ ఆరోపించారు. ఢిల్లీ కాంగ్రెస్ క్యాడర్ మనోభావాలకు విరుద్ధంగా ఆప్‌తో కలిసి నడవలేక కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్ష పదవికి తాను రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో లోక్‌సభ టికెట్ల పంపిణీ విషయంలోనూ తన అభిప్రాయానికి సముచిత విలువ దక్కలేదని అర్విండ్ పేర్కొన్నారు. తాను సూచించిన అభ్యర్థులకు కూడా టికెట్లు రాలేదని ఆయన తెలిపారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ పదవిలో ఉన్నా.. తన మాటకు విలువ లేకపోవడంతో అర్విందర్ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ అసంతృప్తి సెగే ఇప్పుడు రాజీనామా రూపంలో బయటికి వచ్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇక ఢిల్లీలో లోక్‌సభ సీట్ల పంపిణీ అంశంపై ఏఐసీసీ ఢిల్లీ ఇన్‌ఛార్జి దీపక్ బాబ్రియాతో ఇటీవల అర్విందర్ వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది. దీనిపై ఫిర్యాదులు వెల్లడంతో అర్విందర్‌పై చర్యలు తీసుకునేందుకు ఢిల్లీ కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ సమావేశమైంది. అయితే అర్విందర్‌పై చర్యలు తీసుకునే నిర్ణయాన్ని ఏఐసీసీకే వదిలేయాలని నిర్ణయించారు. ఈపరిణామాల నేపథ్యంలో ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ పదవికి అర్విండ్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. అర్విందర్ కాంగ్రెస్ సీనియర్ నేత. ఆయన 15ఏళ్ల పాటు షీలా దీక్షిత్ ప్రభుత్వంలో విద్య, పర్యాటక శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

2017లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. అయితే ఏడాదిలోపే మళ్లీ కాంగ్రెస్‌లోకి తిరిగొచ్చారు. గత సంవత్సరమే (2023 ఆగస్టులో) ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అరవిందర్ సింగ్ లవ్లీని పార్టీ నియమించింది. కాగా, ఇండియా కూటమిలో ఆమ్ ఆద్మీ పార్టీ కూడా భాగస్వామిగా ఉంది. పొత్తులో భాగంగా ఢిల్లీలోని ఏడు లోక్ సభ సీట్లలో ఆప్ నాలుగు చోట్ల, కాంగ్రెస్‌కు మూడు చోట్ల పోటీ చేస్తున్నాయి.

# ప్రజలు ఆశీర్వదిస్తే ప్రశ్నించే గొంతుకవుతా

ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆశీర్వదిస్తే ప్రజల గొంతుకవుతానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలోని పలిమెల మండలం పంకెన, మహముత్తరం మండలం బోర్లగూడెంలో మాజీ ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర పరిశీలకులు ఓరుగంటి రమణారావుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజా కోర్టులో పరాభవం తప్పదని, ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేసి మళ్లీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో సాగునీటి సమస్య, కరెంటు కోతలు, రైతులు, ఆటో డ్రైవర్ ల ఆత్మహత్యలు చోటు చేసుకున్నాయని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణలో సాగు నీరు అందక పోవడంతో 20 లక్షల ఎకరాల పొలాలలో ఎండిపోయాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామ అభివృద్ధికి నిదర్శనమని కొనియాడారు. మన ఊరు మనబడి, కొత్త జిల్లాలు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు, రోడ్లు, తాగునీరు అన్ని సంక్షేమ పథకాలను తీసుకువచ్చి తెలంగాణను ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీల హామీల గురించి ప్రశ్నించాలన్నారు. డీఎస్సి పెట్టి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కనీసం ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను



మోసం చేసిందన్నారు. రిజర్వేషన్లను వాడుకోవడానికి, వారి ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే వివేక్ కుటుంబం రాజకీయాల్లోకి వస్తుందని కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఏ విధంగా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ సారీ పార్లమెంటు ఎన్నికల్లో సామాన్య వ్యక్తిగా, సింగరేణి కార్మికుడిగా ఎంతో రాజకీయ అనుభవం కలిగిన తనను గెలిపిస్తే ప్రభుత్వంతో పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. పలిమెల మండలం పంకెన గ్రామం వద్ద నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ నేతలకు ప్రజలు వారికి స్వాగతం పలికి పెద్దఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** నాయకుడే ఒక సేవకుడి లాగా పని చేస్తున్న తరుణంలో ప్రజలందరూ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కొత్త, పాత కలియిక మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎస్ ఆర్ నగర్ గ్రామం నుంచి ముచ్చర్ల స్టాలిన్, ఎస్ కె హాజీఫ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది, బాలాజీనగర్ గ్రామం నుంచి పురాణం రవి ఆధ్వర్యంలో సుమారు 50 బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలను హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని,రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎస్ కే హాఫీజ్, శసుషిద్దీన్, ఎం డి అబ్బులా, రవి కుమార్, గోవింద వెంకట స్వామి, రఘుపతి, మాలకుమ్మరి రమేష్, అమ్మీర్ పాషా, సయ్యద్ రబ్బానీ, ఖదీర్, మక్తాయిర్, అంజి, చింటూ, ప్రేమలత, శైలజ రాజేశ్వరి, స్వరూప, రాజమ్మ, సుమారు 200 మంది పార్టీ లో చేరినారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఎస్ కె జావేద్, పైసా మహేష్, పులిచేరి రాధాకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ మార్ఫింగ్ చేసింది

దమ్ము, ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయ్.. లేదంటే గద్దె దిగిపో తప్పయిపోయిందని లెంపలేసుకో. మీరిలాంటి అబద్ధాలు చెబితే నేను చూస్తూ ఊరుకోను. ఈ విషయంలో కాంగ్రెస్ బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తోంది. లేని విషయాన్ని ఊహించి భ్రమకల్పిస్తోంది" అని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ పరిస్థితి ఎంత దిగజారిందో ఈ విషయం ద్వారా అర్థం చేసుకోవచ్చని చెప్పారు. కాంగ్రెస్ తొండి ఆట ఆడుతోందని విమర్శించారు. అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ అజెండా అని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని.. కానీ రాష్ట్రంలో బీసీలకు మాత్రం అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వారి రిజర్వేషన్లు వారికే దక్కాలంటే.. బీజేపీ వల్లే సాధ్యవుతుందని స్పష్టం చేశారు.రేవంత్‌కు ప్రచారంలో ఏం చెప్పాలో కూడా అర్థం కాని పరిస్థితి ఉందని విమర్శించారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కూడా రేవంత్ చెప్పలేక పోతున్నారని ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి ఎవరో కూడా రేవంత్ చెప్పలేకపోతున్నారని అన్నారు. రాహుల్ సమర్థ నాయకుడని చెప్పట్లేదని.. రాహుల్‌పై రేవంత్‌కు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. సోనియాగాంధీ ఇటలీలో కాదు.. భారత్‌లో పుట్టిందని చెప్పలేకపోతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ జోడోయాత్ర చేస్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఎంతో మంది నాయకులు రాజీనామా చేసి వెళ్లిపోయారన్నారు. కాంగ్రెస్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీని విమర్శించేందుకు ఏ రకమైన అంశాలు దొరకట్లేదా అని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో కాంగ్రెస్, బీజేపీతో పోలిస్తే నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్.. బీజేపీపై పలు రకాలుగా తప్పుడు ఆరోపణలు చేసినా ప్రజలు వారిని నమ్మట్లేదన్నారు. బీజేపీపై ఒక్కరూ కూడా అవినీతి ఆరోపణలు చేయలేదంటే తమ పాలన ఎలా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఏ రంగంలో అయినా మోదీ పాలనను తప్పుపట్టే అవకాశం లేకుండా అభివృద్ధి చేశారని చెప్పుకొచ్చారు. దుర్మార్గపు, అబద్ధపు, విష ప్రచారాలను కాంగ్రెస్ ప్రజలకు చెబుతోందని ఫైర్ అయ్యారు.రేవంత్‌కు కల వచ్చిందో.. రాహుల్‌కు కల వచ్చిందో.. తమ అజెండాను వారే చెబుతున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. వారు చేస్తున్న తప్పుడు ప్రచారానికి సంబంధించి ఒక్క సాక్ష్యాన్ని కూడా ఎందుకు చూపించట్లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లను నీరుగార్చిందే కాంగ్రెస్ అని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లను అమలు చేస్తూ బీసీలకు విద్యా, వైద్యాన్ని అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందనే భయంలో కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు చెబుతోందన్నారు. తెలంగాణలో 6 గ్యారెంటీలు అమలు చేస్తున్నామని చెప్పి ఓట్లడగలేని పరిస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారన్నారు. రేవంత్.. ప్రమాణాలతో ప్రజలకు న్యాయం జరగదని ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి ఎక్కడా స్పందన రావట్లేదన్నారు. ఆ పార్టీపై అందరూ నిరాశ, నిస్పృహలో ఉన్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తొందరపడి ఓటు వేశామా? అని ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. బీజేపీ అంటే.. ఒక వ్యక్తి కోసం, ఒక కుటుంబం కోసం పని చేసే పార్టీ కాదని స్పష్టం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను మార్ఫింగ్ చేయడంపై కేసు పెట్టాం, ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇది ఆషామాషి కేసు కాదన్నారు. రేవంత్.. నీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలని.. లేదంటే గద్దె దిగిపోవాలని కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు.ఆయన ఇలాంటి అబద్ధాలు చెబితే తాను చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే ఉద్దేశ్యం కాంగ్రెస్‌కే ఉందన్నారు. కాంగ్రెస్ ఏం చేసుకున్నా.. పార్లమెంట్ ఎన్నికల్లో డబుల్ డిజిట్ స్థానాల్లో బీజేపీ గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. బీజేపీ లేని చోట కూడా తెలంగాణలో తమ గ్రాఫ్ బాగా పెరిగిందన్నారు. ఇది తెలిసే కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేస్తోందని ధ్వజమెత్తారు. మోహన్ భగవత్.. రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు జరగాలని కోరారని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలని.. దీన్ని పటిష్ఠంగా అమలుచేయాలని ఆయన కోరారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అజెండాలో తాము పడదలుచుకోలేదన్నారు. ప్రజాసంఘాల నేతలను తాము అరెస్ట్ చేయలేదని తేల్చిచెప్పారు. రేవంత్ పేగులు మెడలో వేసుకుంటానని అంటున్నారని.. ఆయనకు ముఖ్యమంత్రి అయ్యాననే భావన కొంత కూడా లేదని.. ఆయన ఏదైనా మాట్లాడగలరని కిషన్‌రెడ్డి సెటైర్లు గుప్పించారు.

## కాంగ్రెస్‌కు సంజీవనిలా

# నిషేధిత పీఎఫ్ఐ

చేశారని, బీఆర్ అంబేద్కర్‌లోని ప్రతిభను బరోడా మహారాజు గుర్తించారని ప్రధాని వివరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే శాంతి భద్రతలు క్షీణించడం మొదలైందని విమర్శించారు. ఈవీఎంల ట్యాంపరింగ్‌లపై అబద్ధాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీకి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. నిషేధిత పీఎఫ్ఐ కాంగ్రెస్‌కు సంజీవనిలా మారిందని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ నిషేధిత పీఎఫ్ఐ కొమ్ముకాస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ తీరుతోనే బెంగళూర్‌లోని కేఫ్‌లో బాంబు పేలుడు జరిగిందని అన్నారు. దేశాన్ని నాశనం చేయాలని కుట్ర పన్నిన ప్రమాదకర సంస్థ పీఎఫ్ఐని మోదీ ప్రభుత్వం నిషేధించిందని గుర్తుచేశారు. పీఎఫ్ఐ తీస్‌మార్‌ఖాన్ ప్రస్తుతం జైలులో ఉన్నారని అన్నారు. కర్నాటకలోని బళ్లారిలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో కాంగ్రెస్ లక్ష్యంగా ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. బుజ్జగింపు రాజకీయాలతో కాంగ్రెస్ ముందుకెళుతున్న తీరు కర్నాటకకు, దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఓటు బ్యాంక్ కోసం నేరం, ఉగ్రవాదంతో రాజీపడరాదని హితవు పలికారు.

# శెభాష్ సాయిచరణ్..

శాలువాతో సన్మానించారు. మంచి భవిష్యత్ ఉండాలని ఆకాంక్షించారు. సాయిచరణ్ చూపించిన తెగువ ఎంతో మంది యవతకు స్ఫూర్తి అని రేవంత్ అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామకు చెందిన సాయిచరణ్ ఇటీవలే పదో తరగతి పూర్తి చేశాడు. ఈ నెల 26న నందిగామలో స్థానిక ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగింది. తన స్నేహితుడి తల్లి అదే కంపెనీలో పనిచేస్తుండడంతో అగ్ని ప్రమాదం వార్త తెలియగానే సాయిచరణ్ అక్కడికి చేరుకున్నాడు. అప్పటికే చాలా మంది కార్మికులు బయటికి వచ్చేయగా.. మరో 50 మంది వరకు చిక్కుకుపోయారు. కాపాడండి అంటూ అరుస్తున్న వారి ఆర్తనాదాలు విన్న సాయి చరణ్.. అగ్నిమాపక సిబ్బందికి సాయం చేశాడు. నాలుగో అంతస్తుకు వెళ్లి.. తాడు సాయంతో అక్కడున్న వాళ్లు కిందికి వచ్చేలా సాయం అందించాడు. అందరూ కిందికి చేరుకున్న తర్వాత మళ్లీ కిందికి వచ్చాడు. సుమారు ఆరుగురి ప్రాణాలు కాపాడినట్టుగా పోలీసులు చెప్పారు. ఆ సమయంలో సాయి చరణ్ చూపించిన ధైర్య సాహసాలను ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, డీసీపీ నారాయణరెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే శంకర్ రూ. 5 వేలు రివార్డుగా ఇవ్వగా.. తీసుకోవడానికి బాలుడు నిరాకరించాడు కూడా. దీంతో అక్కడ ఉన్నవారంత సాయిచరణ్‌ను మరింతగా మెచ్చుకున్నారు.

# రాముడు అందరివాడు.. మనమూ జైశ్రీరాం అందాం

అంబానీ లాంటి వాళ్లకు రుణమాఫీ చేశారని ఆరోపించారు. తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ అని మండిపడ్డారు. పదేళ్లలో ప్రజలను మోసం చేసినవాడు నరేంద్ర మోదీ అని.. మనల్ని ప్రజలు ఓడించలేదు.. మనల్ని మనమే ఓడించుకున్నామన్నారు. కరీంనగర్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్‌లో బీజేపీ–బీఆర్ఎస్ మధ్య పోటీ అన్నారు. పోటీలో కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ముక్కు మొహం తెలియని వారిని తీసుకువచ్చి నిలబెట్టారని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్‌కు జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పోటీ చేయాలని ఉండేదని.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో కరీంనగర్‌కు డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థికి కండువా లేకుండా తిప్పాపూర్ బస్టాండ్‌లో నిలబెడితే ఆ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తించరన్నారు. 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కి వస్తే రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు సంవత్సరంలోపు వస్తుందన్నారు. వరి పంటకు ఇస్తానన్న రూ.500 రూపాయల బోనస్ బోగస్ అయ్యిందని.. ఆరు హామీలు అమలుకావడం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు కూడా మాయం అవుతాయని.. 70ఏళ్ల వయసులో తుంటి విరిగినా కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారన్నారు. తల్లిలాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలు పక్కన బెట్టి ఎండను లెక్క చేయకుండా ముందుకు రావాలన్నారు. రోజులో ఉదయం గంట, సాయంత్రం గంట కష్టపడితే విజయం మనదేనన్నారు. పోటోలు దిగి వాట్సాప్‌లో పెట్టడం కాదని.. అన్నీ అడగాలి.. అధికార పార్టీకి తొత్తులుగా మారిన అధికారులు, తోకాడిస్తున్న పోలీసులు మళ్లీ మన మాట వినాలంటే మనకు 10–12 సీట్లు రావాలన్నారు. సంవత్సరంలోగా మళ్లీ కేసీఆర్ రాష్ట్రాన్ని శాసించే రోజు రావాలంటే.. మన గెలుపే సమాధానం కావాలన్నారు. పంచాయతీలు, పగలు పక్కనపెట్టి.. అందరూ కేసీఆర్ మనుషులేనన్నారు.

## ఒడిషాలో బీజేడీతో బీజేపీ లాలూచీ

ఢిల్లీ అంకుల్, నవీన్ బాబు ఒప్పందం చేసుకున్నారని అదానీకి రాష్ట్రాన్ని కట్టబెట్టారని అన్నారు. వీరంతా కలిసి రాష్ట్ర ప్రజలకు పాన్ అందించారని చెప్పారు. పాన్ అంటే పాండియన్, అమిత్ షా, నరేంద్ర మోదీ, నవీన్ పట్నాయక్ అని రాహుల్ వివరించారు. వీరంతా మీ మొత్తం సంపదను మూకుమ్మడిగా చోరీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఒడిషాలో కాంగ్రెస్ సర్కార్ కొలువుతీరే సమయం ఆసన్నమైందని అన్నారు. మోదీ దేశంలో అత్యంత సంపన్నులైన 22 మంది కోసం పనిచేస్తుంటే అదే తరహాలో కొద్ది మంది మేలు కోసం సీఎం నవీన్ పట్నాయక్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ మైనింగ్ స్కామ్ జరిగిందని, రైతుల భూములు లాక్కుంటున్నారని కేంద్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఈ పార్టీలు లూటీ చేసిన మీ సొమ్మును తిరిగి మీకు అందిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు.

# రూ.600కోట్ల డ్రగ్స్ సీజ్

**గుజరాత్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** గుజరాత్ తీరంలో పాకిస్థాన్ బోటు నుంచి 86 కేజీల మాదక ద్రవ్యాలను భారతతీర రక్షక దళం స్వాధీనం చేసుకుంది. దాంతో పాటు ఓడలో ఉన్న 14 మందిని కూడా అరెస్టు చేసింది. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ రూ.600 కోట్లు ఉంటుందని అంచనా. కోస్ట్‌గార్డ్, గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోతో కలిసి అరేబియా సముద్రంలో ఆపరేషన్ నిర్వహించారు. అయితే, పాకిస్థాన్ బోటు నుంచి డ్రగ్స్ ఎలా స్వాధీనం చేసుకున్నారనే విషయాన్ని కోస్ట్‌గార్డ్ ఇంకా వివరాలు వెల్లడించలేదు. మారిటైమ్ సేఫ్టీ ఏజెన్సీ ప్రకారం.. ఆపరేషన్ రాత్రిపూట నిర్వహించింది. కోస్ట్‌గార్డ్ నౌకలు, విమానాలను ఆపరేషన్ కోసం వినియోగించారు. ఎన్‌సీబీ, ఏటీఎస్ అధికారులు ఐసీజీ షిప్ రాజ్‌రతన్‌లో అనుమానాస్పద బోటును గుర్తించారు. నిపుణుల బృందం పాక్ బోట్‌లోకి దిగి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 86 కిలోల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 14 మంది సిబ్బందితో పాటు పాకిస్థానీ పడవను స్వాధీనం చేసుకున్నారు. విచారణ కోసం బోట్‌ను పోర్‌బంద్‌కు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సంపాదకీయం

# వ్యూహం ఫలిస్తుందా?

లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు, పనితీరుకు రెఫరెండంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొనడం విస్తృత చర్చకు దారితీస్తోంది. ఎన్నికల షెడ్యూలు నాటికి మూడున్నర నెలల పాలనను చూసి ఓటేయాలని రేవంత్ కోరడం అందరినీ విస్మయానికి గురి చేసింది. పాలన ఆరంభ దశలోనే ఉండగా.. మైండ్‌గేమ్‌తో విపక్షాలను దెబ్బతీయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో విభిన్న ఫలితాలు ఉంటాయనే అంచనాలున్నాయి. ప్రజాతీర్పు దానికి ప్రామాణికం కానున్నది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్.. వాటిలో ఒక్క మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ గ్యారెంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. రైతు రుణమాఫీ చేయనేలేదు. రైతుబంధు స్థానంలో తెస్తామన్న రైతు భరోసా ఊసేలేదు. రైతుబంధు కింద పెట్టుబడి సాయం కూడా మూడెకరాల వరకే అందించినట్టు తెలుస్తోంది. ఆరోగ్యశ్రీ పథకానికి రూ.10 లక్షల చికిత్స పరిమితిని బీఆర్ఎస్ ప్రభుత్వమే వారి హయాంలో పెంచినందున అది కాంగ్రెస్‌కు అంతగా లాభించలేదు. గతేడాది డిసెంబరు ఏడో తేదీన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్.. వాటిలో ఒక్క మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ గ్యారెంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. రైతు రుణమాఫీ చేయనేలేదు. రైతుబంధు స్థానంలో తెస్తామన్న రైతు భరోసా ఊసేలేదు. రైతుబంధు కింద పెట్టుబడి సాయం కూడా మూడెకరాల వరకే అందించినట్టు తెలుస్తోంది. ఆరోగ్యశ్రీ పథకానికి రూ.10 లక్షల చికిత్స పరిమితిని బీఆర్ఎస్ ప్రభుత్వమే వారి హయాంలో పెంచినందున అది కాంగ్రెస్‌కు అంతగా లాభించలేదు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుకు కోటి మంది దరఖాస్తు చేసుకుంటే 40 లక్షల మందికి మాత్రమే వర్తింపజేయడంతో మిగిలినవారు అసంతృప్తితో ఉన్నారు. రూ.500 సిలిండర్ పథకం ప్రారంభమే కాలేదు. రాష్ట్రంలో గత పదేండ్లుగా కరెంటు, సాగు, తాగునీటి సమస్యలు లేవనేది నిర్వివాదాంశం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు కోతలు ఉంటున్నాయనేది నిజం. తాగునీటి సరఫరాలో ఆటంకాలున్నాయి. సాగునీటి వ్యథ నెలకొంది. మేడిగడ్డ బరాజ్‌లోని మూడు పిల్లర్లు కుంగితే మొత్తం రిజర్వాయరే కుంగిపోయిందని చెప్పి.. కాళేశ్వరం నీళ్లను వినియోగించకపోవడంతో సాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తమైపోయింది. ఫలితంగా పంటలు ఎండిపోయాయి. పేదింటి ఆడపిల్లల పెండ్లికి కళ్యాణలక్ష్మి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. కానీ, దాని ఊసే ఎత్తడం లేదు. నిరుద్యోగ భృతిపై మాట మార్చేశారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రయత్నించలేదు. బీఆర్ఎస్ హయాంలో నియామక పరీక్షలు, ఎంపికలు పూర్తయిన వారికి మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం నియామకపత్రాలు ఇచ్చింది. వాటిని ఇప్పుడు తమ ఖాతాలో వేసుకుంది తప్ప కొత్తగా ఒక్క ఉద్యోగ నియామకాన్ని చేపట్టలేదు. ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి సైతం నిజం చెప్పకుండా తామే నియామకాలు చేశామని చెప్పించడం సహేతుకమే కాదు. ప్రతీకారేచ్ఛతో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై కంటే అధికంగా ప్రతీకారేచ్ఛపైనే దృష్టి సారించినట్టు కనిపిస్తున్నది. ఐదేండ్లు పాలించే అవకాశం ఉన్నా.. విపక్ష బీఆర్ఎస్ నుంచి ముప్పు ఉందనే ప్రచారం చేసి, ఆ పార్టీని దెబ్బతీయడానికి కాంగ్రెస్ పూనుకుంది. పాలనాంశాలను రాజకీయాలకు ముడిపెట్టింది. సాగునీటి ప్రాజెక్టుల గేట్లు మూసేసి గాంధీభవన్ గేట్లు తెరిచి బీఆర్ఎస్ ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకుంది. బీఆర్ఎస్ గెలిచిన జడ్పీలు, కార్పొరేషన్లు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీలు చివరికి ప్రాథమిక సహకార సంఘాల్లోని సభ్యులను పార్టీలోకి చేర్చుకొని ఆయా స్థానాలను దొడ్డిదారిన కైవసం చేసుకుంటోంది. గత ప్రభుత్వ హయాంలోని పథకాలు, కార్యక్రమాలు, ఉత్తర్వులు, నిర్ణయాలు ఇలా అన్నింటిపైనా విచారణలకు ఆదేశించింది. విచారణ ప్రారంభం కాకముందే వాటిపై లీకులు ఇచ్చి అవే నిజాలని ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు సమీక్ష సమావేశాల కంటే విపక్షాన్ని విమర్శించడంపైనే ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. వ్యూహం ఫలిస్తుందా? గతేడాది నవంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 64 స్థానాలను గెలిచిన కాంగ్రెస్ లోక్‌సభలో మెజారిటీ స్థానాలు వస్తాయనే అతి నమ్మకంతో ఉన్నది. తాము ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని ప్రజలు నమ్ముతారనే భావన ప్రభుత్వంలో కనిపిస్తోంది. అయితే 2018 శాసనసభ ఎన్నికల్లో 88 స్థానాలు గెలిచిన బీఆర్ఎస్ ఆ వెంటనే 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 9 స్థానాలే గెలిచిందనే విషయాన్ని మరిచిపోవద్దు. ప్రజలు విజ్ఞులు. వారు ఏది మంచి, ఏది చెడో తెలుసుకొని విలక్షణ తీర్పు ఇస్తారని పాలకులు గుర్తించాలి. సమీక్షించుకోవాలి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ పదేండ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేసినా.. ప్రజలు మార్పును ఆశించి కాంగ్రెస్‌కు పట్టం గట్టారు. బీఆర్ఎస్ ఎందుకు ఓడిపోయింది? తాము ఎందుకు గెలిచాం? తామేం చేయాలి? అంటూ నాలుగు నెలల పాలనను సమీక్షించుకునే ప్రయ త్నం ప్రభుత్వం చేయలేదు. తమను తాము ప్రశంసించుకుంటే, అందరూ అదే నమ్ముతారనే భావన సరికాదు. విపక్షంపై పగ, ప్రతీకారాల మీద దృష్టి పెట్టకుండా రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. పాలకుల ఆలోచన విధానాలు రాష్ట్రానికి మేలు చేస్తేనే ఓటర్లు ఆదరిస్తారు. ఐదేండ్ల తర్వాతే ప్రజలు మారుతారని అనుకోవడం మూర?త్వమే అవుతుంది. తమకు సరైన పాలన అందడం లేదని భావిస్తే నెలల్లోనే వారి తీర్పు మారుతుందని పాలకులు గుర్తించి, అందుకు తగ్గట్టుగా నడుచుకోవాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# భావి భారత నిర్మాణంలో
# యువ ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర

భారత దేశ జనాభాలో15బి 29 యేళ్ల.యువత 27.5శాతం వున్నారు యువత జాతి ప్రగతికి సంధాన కర్తలు' అభివృధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోంది .మన దేశములో యువత శాతం పెరుగుతుంది .మన దేశ%శీ% 2020 నాటికి ప్రపంచములో అత్యంత 'యువ దేశంగా" నిలిచింది. దేశ జనాభాలో 40 శాతం ఉన్న యువత అత్యంత మానవ వనరు అని చెప్పవచ్చు జాతి భవిష్యత్తు వారే కనుక యువత నిర్వహించాల్సిన పాత్ర మహత్త రమైంది.వారి సృజనాత్మకత ఉత్సాహం' శక్తి కలిసి దేశంలో అద్భుతఫలితాలివ్వగలవు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దోహదపడేభలమైన మానవ వనరులు యువత దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపే సత్తా వున్న యువతకు దేశ రాష్ట్ర స్థాయి. రాజకీయాలలో ప్రవేశించి క్రియాశీల పాత్ర పోషిం చాలి. దేశ గతిని మార్చి సామాజిక ఆర్థిక వ్యవస్థలో మార్పులకు యువత సారథ్యం వహించాలి. ప్రపంచములోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో లోకసభకు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. దేశములో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. చైతన్య శీలురైన ఓటర్లె ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలు.దేశ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రగతి శీల నాయకులు చట్ట సభల్లో కొలువైతేనే ప్రజా సంక్షేమం అభివృద్ధి జరిగి ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుంది. ఓటర్లు నిస్తేజం వీడి విజ్ఞతతో నిజాయితీ పరులను సమర్థులను ప్రజా సేవకులను ప్రజా ప్రతినిదులుగా ఎన్నుకోవాలి. ప్రజల జీవితాలలో వెలుగు తెచ్చే సామర్థ్యం వున్న నాయకులను చట్ట సభలకు ప్రతినిధులుగా ఎన్నుకోవాలి. బావి భారత నిర్మాణములో యువ ఓటర్లదే కీలక పాత్ర ప్రభుత్వ నిర్మాణములో శక్తి వంతమైన ఓటు హక్కునమోదు ఓటు హక్కు వినియోగంలో యువతరం నిర్లిప్తత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపంగా పరిణమించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల వెల్లడించిన వివరాలు ప్రజాస్వామ్య వాదులను దిగ్భ్రాంతికి గురి చేశాయి. 18 వ లోక సభకు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తొలి సారి ఓటు హక్కు పొందిన18-19 సంవత్సరాల వయసు గల యువ ఓటర్లు 1.89 కొట్లు దేశ వ్యాప్తంగా 18 ఏళ్లు నిండి ఓటరుగా నమోదు కవడానికి అర్హులైన వారు 4.90కొట్ల మంది వున్నారు. ఎన్నికల సంఘం ఇచ్చిన సమాచారం ప్రకారం విశ్లేషిస్తే కేవలం 38 శాతం ఓటర్ల జాబితాలో నమోదైనట్లు తెలుస్తుంది. 62 శాతం యువత ఓటు హక్కు నమోదులో నిర్లక్ష్యం ప్రదర్శించడం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. రాష్ట్రాల వారీగా యువత ఓటు హక్కు నమోదులో నిర్లిప్తత చోటుచేసుకుంది. బీహార్ లో18 బి19 ఏళ్ల వయసులో వున్న యువత కేవలం 17 శాతం మంది కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు.కానీ ఆ రాష్ట్రములో 54 లక్షల మంది యువత వున్నారు. వారిలో 9.3 లక్షల మందిమాత్రమే ఓటు హక్కు పొందారు. డిల్లీ లో అర్హతగల యువ ఓటర్లు 7.20లక్షలు వున్నారు కానివారిలో 1.50 లక్షల మంది(21శాతం) ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఉత్తర ప్రదేశ్ లో23 శాతం మహారాష్ట్ర27 శాతం మాత్రమే ఓటు హక్కు కోసం తమ పేరు నమోదు చేసుకున్నారు. తెలంగాణలో యువ ఓటర్లు12 లక్షల మంది వున్నారు . వారిలో8 లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.67 శాతం ఓటు హక్కు నమోదుతో తెలంగాణ దేశములో ప్రథమ. స్థానం పొందింది. జమ్మూ కాశ్మీరు 62 శాతం 'హిమాచల్ ప్రదేశ్ 60 శాతం దేశములోని కేవలం 12 రాష్ట్రాల్లో18-19 ఏళ్ల యువ ఓటర్లు తమ ఓటు హక్కు నమోదు50 శాతానికి మించలేదు. .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నికలు ఓటు హక్కు ప్రాధాన్యం మీద పాఠశాల కళాశాల స్థాయిలో సదస్సులు నిర్వహించాలి. విద్యార్థి సంఘానికి ఎన్నికలు నిర్వహించాలి. ప్రజాస్వామ్య ప్రక్రియ పట్ల విద్యార్థి దశలోనే అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించాలి. గెలుపు ఓటములు నిర్ణయించడంలో ఒక్కే ఓటే కీలకం .ఓటు హక్కు నమోదు వినియోగం పట్ల యువత నిర్లక్ష్యం ఉదాసీనత విడనాడాలి. గతములో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశములో పోలింగ్ 70 శాతం మించలేదు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో రెండు దశల పోలింగ్ ముగిసింది. తొలి దశలో 65.5 శాతం రెండో దశలో63.5 శాతం పోలింగ్ నమోదైంది.జనాభాకు అనుగుణంగా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న ఓటింగ్ శాతం తగ్గి పోవడం ఆందోళన కలిగిస్తుంది.

**యువత రాజకీయాలు...** యువకులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వివిధ రాజకీయ పార్టీలు అనుబంధ సంఘాలలో విద్యార్థి సంఘాలు. యువజన సంఘాలు.ఓటు హక్కు నమోదు ఓటు తొలగింపు వినియోగం పట్ల యువతకు అవగాహన కల్పించాలి. ఎన్నికల మ్యానిఫెస్టోలో యువత అభివృద్ధి 'ఉపాధి అవకాశాల కల్పన పథకాల ప్రస్తావన లేక పోవడం వల్ల నాయకుల మీద విశ్వాసం కోల్పోవడం తదితర అంశాలు యువ ఓటర్లు ఓటింగ్లో ఆసక్తి చూపడం లేదు.
లియువతకు 50 శాతం టికెట్స్ ఇవ్వాలిలి లిరాజకీయ పార్టీలు యువతకు తప్పనిసరిగా 50% సీట్లు కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లుగానే నేటి యువత రేపటి నాయకులు' భవిష్యత్తు దేశ ప్రగతి రథ సారథులు. కనుక దేశ భవిష్యత్తు వీరిపైనే ఉంది. జనాభాలో15 బి 29 యేళ్ల వయసున్న యువత 27.5 శాతం వుంది యువ శక్తి వనరులు ఎక్కువ వున్న దేశంగా భారత్ ప్రపంచములో గుర్తించ బడ్డది . విద్యావంతులలో గ్రాడ్యుయేషన్. పోస్ట్ గ్రాడ్యుయేషన్. డాక్టరేట్ పట్టభద్రులు కూడా వివిధ సంఘాలలో వివిధ రాజకీయ పార్టీలలో వివిధ బాధ్యతల్లో కొనసాగుతున్నారు. వార్డు సభ్యుడు మొదలుకొని పార్లమెంటు సభ్యుడు వరకు చట్టసభలకు జరిగే సార్వత్రిక మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి పార్టీలు టికెట్స్ ఇవ్వాలి గతంలో యువత రాజకీయ పార్టీలో పార్టీకి చేసిన సేవలు సీని యారిటీ నిబద్ధత ప్రజా సంబంధాలు మొన్నగు అంశాలనులెక్కలోకి తీసుకోవాలి. రిజర్వేషన్ వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**యువత రాజకీయాలు ఉపాధి కల్పన...** భారత దేశం ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగం ప్రధానమైనది. "ఓనామాల నుండి డాక్టరేట్ డిగ్రీ "వరకు ఉన్నత విద్యలను అభ్యసించిన కూడా ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదు. కనుక సామాజిక అంశాలపై సంక్షేమ పథకాలపై దేశ పరిస్థితులపై సమగ్ర అవగాహన కలిగిన యువతకు' చట్ట సభలకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలు టికెట్ల ను కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాలలో యువనాయకత్వము అభివృద్ధి చెందుతుంది. గ్రామీణ సమస్యల పరిష్కారానికి యువత శక్తివం తంగా పనిచేసే అవకాశంఏర్పడుతుంది.నిరుద్యోగ యువతకు రాజకీయ రంగములో పరోక్షంగా ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కొంతవరకు నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. యువత 'సంఘ విచ్ఛిన్నకర కార్యకలాపాలకు దూరంగా వుండే అవకాశం కలుగుతుంది. రాజకీయ పార్టీలు విద్యావంతులైన యువతకు చట్టస భలకు ప్రజాప్రతి నిధులుగా అవకాశాలు కల్పించాలి. గుణాత్మక మార్పులు యువత భాగస్వామ్యంలో ప్రతి జిల్లా కేంద్రాలలో ఎంప్లా యిమెంట్ కార్యాలయాలలో నిరుద్యోగులుగా ఉద్యోగ అవకాశాల కోసం సంవత్సరాల పాటు ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు నైపుణ్యాభివృద్ధి 'రాజ్యాంగ అంశాలు కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాల' ప్రగతి పథకాల అమలులోశిక్షణ ఇవ్వాలి. శిక్షణ పొందిన యువత ప్రజలను వివిధ పథకాలలో భాగస్వాములను చేస్తూ దేశములో గుణాత్మక పరిమాణాత్మక మార్పుల సాధనలో యువశక్తిని సంపూర్ణంగా ఉపయో గించాలి.

**సామాన్యుని ముంగిట్లో ప్రగతి ఫలాలు యువత...** ప్రజాస్వామ్యం ప్రగతి ఫలాలు సామాన్యుని ముంగిట్లోకి చేర్చడానికి యువత కృషి చెయ్యాలి. యువతకు వివిధ రాజకీయ పార్టీలు ప్రజల సేవ చేయడానికి అవకాశం కల్పించాలి. వారికి అవకాశాలు దక్కకపోవడంతో ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో రాజకీయ పార్టీలు వివిధ అనుబంధ సంఘాలలో సేవలు మాత్రమే ఉపయోగించుకొని వారికి తగిన అవకాశాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులుగా. పని లేకపోవడం వల్ల సోమరులుగా తయారై మత్తుకు మాదక ద్రవ్యాల వినియోగం' దొంగతనాలకు 'డ్రగ్స్‌కు అలవాటు పడి నేరాలకు పాలుపడుతున్నారు. వివిధ వ్యసనాలకు అలవాటు పడి నిరాశ 'నిస్పృహలకులోనై డిప్రెషన్ తో' ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబ సభ్యులకు" గర్భ శోకం" కలిగిస్తున్నారని అనేక సామాజిక ఆర్థిక సర్వేల్లో వ్యక్తమైంది. యువత కుటుంబ సభ్యులపై వృద్ధులైన తల్లిదండ్రులపై బ్రతుకు భారంగా రోజులు సాగదీస్తున్నారు.
దేశ స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్య అనతరం తెలంగాణ ఉద్యమం వరకు దేశంలో జరిగిన సాంఘిక' రాజకీయ 'పౌర ఉద్యమాల వ్యూహాల్లో 'కార్యకలాపాల్లో యువత కేంద్ర బిందువుగా వుండడం గమనార్హం రాజకీయ పార్టీలు యువతను పార్టీజెండాలు పట్టి జై కొట్టడానికి గొంతులు చించుకొని నినాదాలు బిగ్గరగా ఇవ్వడానికి మాత్రమే వీరిని ఉపయోగించుకుంటే సరిపోదు.

**రాజకీయ పార్టీలకు కనువిప్పు...**
మైకెల్ గ్రీస్ రాసిన " సామాజిక రాజకీయ మార్పులో క్రియాశీలక ప్రతినిధులుగా యువత" అనే పుస్తకములో యువతలో సానుకూల దృక్పథం కలిగించి అభివృద్ధికి అనువుగా మలుచుకోవడం అనేది ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలోని బలీయమైన ఉద్యమం చేపట్టాల్సి ఉంటుందనీ పేర్కొవడం రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి.ప్రస్తుతం రాష్ట్రంలోను దేశంలోను వివిధ రాజకీయ పార్టీలలో వివిధ విభాగాల్లో ప్రతినిధులుగా వివిధ హోదాలలో పనిచేస్తున్న యువత సేవలను గుర్తించాలి. పెరిగిన జనాభా వల్ల నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయినా కనీసం ప్రజా ప్రతినిధులుగా ప్రజాసేవ చేయడానికి అవకాశం కల్పించాలని వివిధ రాజకీయ పార్టీలకు యువత విద్యావంతులు అభిప్రాయ పడుతున్నారు .

**నేటియువత బినేటి నాయకులే...**
విద్యావంతులైన యువతకు స్థానిక సంస్థల నుండి చట్ట సభలకు ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించి సామాజిక ఆర్థిక వికాసంలో యువతను విద్యావంతులను బాగస్వాములను చెయ్యాలి . "నేటి యువత రేపటి నాయకులు" అనే నినాదాన్ని మానుకొని "నేటి యువత నేటి నాయకులే "అన్న స్పృహ రాజకీయ పార్టీలకు కలుగాలి చట్ట సభలకు యువతను ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించి రాజకీయ పార్టీలు యువత రాజకీయాల్లో రాణించి ప్రజాసేవ చేయడానికి రాచబాట వెయ్యాలి. అభివృధి కర ఆదర్శ వంతమైన భారత్ నిర్మాణములో అన్ని రంగాలలో దూసుకుపోతున్న యువతకు రాజకీయ రంగంలో ప్రవేశం కల్పించాలి .చట్ట సభల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కలిపించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలి . దేశంలోగుణాత్మక మార్పుల ఆవిష్కరణలో యువ శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగాలి ఎవరికి తలవంచనీరీతిలోసంపూర్ణమైన ఆత్మవిశ్వాసంతో రాజకీ యాలలో యువత ముందుకు సాగాలి

**మెరుగైన రాజకీయాలు యువత...**యువత మెరుగైన' సుస్థిర రాజకీ యాలతో నేరమయ రాజకీయాలను అడ్డుకొని సుస్థిరాభివృధి కొర కు యువ శక్తి కృషి చెయ్యాలి. "లే మేలుకో రాజకీయాలలో ముందు కు సాగిపో "లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకు అన్న ,"స్వామీ వివే కానంద బోధనల స్ఫూర్తి తో 'నిరంతరం ముందుకు సాగాలి.యువ శక్తిని అభివృధి వనరుగా తీర్చిదిద్దాలి. ప్రగతి శీల రాజకీయాలతో "స్వయంసమృద్ధ" "స్వావలంబన "స్వదేశీ "ఆత్మనిర్బర భారత్ "ఆవిష్కరణకు ఉద్యమిద్దాం...

నేదునూరి కనకయ్య. 9440245771

# దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవి వర్మ



"రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు - జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియు లకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావనిలోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంతం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి. 1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారతదేశంలో ప్రశంసా పాత్రమై, కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు. పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచుకున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చివేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై-పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# మణిపూర్‌లో ఉగ్ర దాడి



**మణిపూర్:** ఈ కారణంగా గ్రామ వాలంటీర్ల మధ్య కాల్పులు జరిగాయి. కాంగ్‌పోక్పి జిల్లా సమీపంలోని కొండల నుండి ఇంఫాల్ లోయ నుండి కౌత్రుక్ గ్రామంపై అనేక డజన్ల మంది ప్రజలు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో ఈ సంఘటన జరిగిందని పోలీసు అధికారి తెలిపారు. ఈ విచక్షణారహిత కాల్పుల కారణంగా, కొన్ని బుల్లెట్లు గ్రామస్థుల ఇళ్ల గోడలను బద్దలు కొట్టాయని, మహిళలు, పిల్లలు, వృద్ధులను సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారని పోలీసులు తెలిపారు. 'పంపి' అని పిలవబడే మోర్టార్ షెల్స్ కూడా గ్రామంపై కాల్పులు జరుపుతున్నాయని, ఇది నివాసితులను భయాందోళనలకు గురిచేస్తున్నదని పోలీసులు తెలిపారు. దాడి తరువాత, కౌత్రుక్ గ్రామానికి చెందిన వాలంటీర్లు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. ఇది కాల్పులకు దారితీసింది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి భద్రతా సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపుతున్నట్లు పోలీసు అధికారి తెలిపారు. అయితే, నివేదిక సమర్పించే వరకు ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 26 తెల్లవారుజామున 2:15 గంటలకు మణిపూర్‌లో ఉగ్రవాదుల దాడి జరిగింది. ఈ దాడిలో సీఆర్పీఎఫ్ 128వ బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లు వీరమరణం పొందారు. ఈ ఘటన నరసేన ప్రాంతంలో చోటుచేసుకుంది. ఈ దాడిని కుకీ ఉగ్రవాదులు చేశారు. గత ఏడాది మే 3న మణిపూర్‌లో కుకీ, మైతేయి అనే రెండు కులాల మధ్య ఘర్షణ చెలరేగడంతో కుల హింస చెలరేగింది. ఆ తర్వాత కూడా ఈ పోరాటం ఆగడం లేదు. కౌత్రుక్ గ్రామం దాడులకు అత్యంత సున్నితమైన ప్రాంతాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. గత సంవత్సరం మే 3 నుండి, ఇంఫాల్ లోయలోని మెయిటీలు, సమీపంలోని కొండలలోని కుకీల మధ్య జాతి వివాదంలో 200 మందికి పైగా మరణించారు.. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# ప్రజాసేవలో ఘనాపాఠీ... రారెవరూ ఆయనకు సాటి



నీతి, నిజాయతీలకు మారుపేరు, నిబద్ధతకు ప్రతిరూపం ఆయన. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన ప్రజా నాయకుడు. రాజకీ యాల విలువలకు పెద్దపీట వేసి, ప్రజాపోరాటాల్లో పాల్గొన్న చైతన్య శాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ శాసనసభ్యుడు, గ్రంథా లయోద్యమ సారథి, రాష్ట్ర తొలి అధికార భాషా సంఘం అధ్యక్షుడు, బహుగ్రంథకర్త. ోరాట యోధుడు, ప్రజా సేవకుడు. ఆజన్మ బ్రహ్మ చారి, అపర భీష్ముడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఖాదీ దుస్తులతో, చేతిలో ఖాదీ సంచితో నిరాడంబరంగా కనిపించే అజాత శత్రువు.ఆయన గురించి ఎంత రాసినా తక్కువే. ఆయనే ప్రజలు మెచ్చిన నేత... వావిలాల గోపాల కృష్ణయ్య. వావిలాల గోపాలకృష్ణయ్య (సెప్టెంబరు 17, 1906 - ఏప్రిల్ 29, 2003) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, గాంధేయవాది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు, పద్మ భూషణ పురస్కార గ్రహీత. కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత. 1906 సెప్టెంబరు 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో వావిలాల నరసింహం, పేరిందేవి దంపతులకు నాలుగో సంతానంగా జన్మిం చారు. పలనాడు పుల్లరి సత్యాగ్రహంలో గార్లపాటి హనుమంతరావు తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యుడిగా ఉంటూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావల్సిం దేనని పట్టుబట్టారు. 1925లోనే సత్తెనపల్లిలో 'శారదానిలయం' అనే గ్రంథాలయాన్ని, వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ హయర్ స్టడీస్ అనే సంస్థని గుంటూరు అరండల్‌పేటలో ఏర్పాటు చేశారు. 1974 - 77 కాలంలో తెలుగు అధికారభాషా సంఘం అధ్యక్షునిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సివిక్ బోర్డు సభ్యుడిగా పనిచేసారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి, గెలుపొందారు. 1952లో సత్తెనపల్లి నియోజ కవర్గం ఏర్పడటంతో అక్కడ పోటీ చేసి తొలి శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలు అందించారు. 1952, 1955, 1962, 1972 ఎనికల్లో వరుసగా నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలిచి 19 ఏళ్ల పాటు ప్రజా సేవలో నిలిచారు. ఆయన కృషి ఫలితంగానే శాతవాహన నూలు మిల్లు, ఫణిదం చేనేత సహకార సంఘం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటయ్యాయి. సమాజంలో అసమానతలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. మద్యపాన నిషేధ ఉద్యమ సంస్థ బాధ్యుడిగా, గ్రంథాలయ ఉద్యమ రథ సారథిగా, దళిత, గిరిజనోద్ధరణ ఉద్యమ నాయకుడిగా ఆయన ముందు నడిచారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలను అందుకున్నారు. ఏక సంథాగ్రాహి, తెలుగు ఆంగ్ల భాష లలో అనేక గ్రంథాలు రచించిన మేధావి. తెలుగులో నలభై అయి దు, ఆంగ్లంలో పదహారు పుస్తకాలు రచించారు.1922లో 'శివాజీ', 1947లో మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి? 1951లో విశాలాంధ్రం, 1976-77లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం తదితర రచనలు చేశారు. పత్రికా విలేఖరిగా ప్రారంభించి ప్రజా సేవకే సర్వం త్యాగం చేసిన త్యాగశీలి, ధన్య జీవి గోపాలకృష్ణయ్య. సుదీర్ఘమైన ఆయన ప్రజా జీవిత ప్రస్థానంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 'విశాలాంధ్ర' ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్య మం. అన్నిటికన్నా అతి ముఖ్యమైనది నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కోసం ఆయన చేసిన కృషి మరువ రానిది. నాటి ప్రధాని నెహ్రూ చేత ఆ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేయించటంలో వావిలాల కృషి మరవ లేనిది. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' అనే సత్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం వీరిని 'పద్మ భూషణ్' బిరుదుతో సత్కరించింది. చివరి రోజులలో ఆనారోగ్యానికి గురై నిమ్స్‌లో కొంతకాలం వైద్యం చేయించుకొన్న ఆయన 2003 ఏప్రిల్ 29న మరణించారు. వావిలాల శత జయంతిని పురస్కరిం చుకొని 2006 సెప్టెంబర్ 14వ తేదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నాటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణ జేటి రోశయ్య, నాటి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు, నాటి సహకార శాఖ మంత్రి కన్నా లక్ష్మీనా రాయణ తదితరుల భాగస్వామ్యంతో సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో వావిలాల గోపాలకృష్ణయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 నినాదం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సబ్బండ వర్గాల సంపూర్ణ మద్దతుతో చేవెళ్ల గడ్డపై భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని, వికారాబాద్ మాజి కౌన్సిలర్ బిఆర్ శేఖర్ ముదిరాజ్ అన్నారు వారు నినాదం ప్రతినిధితో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 96 బీసీ కులాలను ఐక్యం చేసి ఒకే తాటిపైకి తెచ్చి అలుపెరుగని పోరాటం చేసి హక్కులు సాధించిన మహానేత కాసాని జ్ఞానేశ్వర్ అని అన్ని వర్గాల హక్కులలో ముందుండి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరాయంగా పోరాడిన గొప్ప నేతకు మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించడాన్ని చేవెళ్ల నియోజకవర్గం సువర్ణ అవకాశంగా భావించి అన్ని కులాలు వర్గాలు ఏకమై కాసాని గెలుపుకు నడుము కట్టాయని అన్ని వర్గాల సంపూర్ణ మద్దతుతో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమన్నారు, మే 13 వ తారీకు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరుకున్నారు.

## బిజెపిలో చేరనున్న బిఆర్ఎస్ నేత మున్సిపల్ కార్పొరేషన్ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ భారతీయ జనతా పార్టీలో చేరనున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ లో జరిగే బిజెపి ఎన్నికల బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో జి హెచ్ ఎం సి గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి రావు తో కలిసి బీజేపీ పార్టీలో చేరనున్నారు. తెలంగాణ ఉద్యమకారునిగా భారత రాష్ట్ర సమితి కి రచ్చ చక్రధర్ ఎన్నో సేవలు అందించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో తనకు రావలసిన కార్పొరేటర్ పదవిని సైతం ఇతర నాయకునికి ఇచ్చినప్పటికీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ముందుండి గెలిపించారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోవడం ఆ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పలువురు నేతలు ఇతర పార్టీలలో చేరుతున్నారు. అదే కోవలో రచ్చ చక్రధర్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా ఆకర్షణ పరిపాలన కు ఆకర్షితులై బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఏప్రిల్ 29 సాయంత్రం నాలుగు గంటలకు నిజాంపేట్ కార్పొరేషన్ హనుమాన్ దేవాలయం వద్ద జరిగే బహిరంగ సభలో భారతీయ జనతా పార్టీ లో చేరనున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ నాయకులు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో విస్తృతంగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శిరిగిరి రాజు, ఉదారి సత్యనారాయణ యాదవ్ లు మాట్లాడుతూ గతంలో రేవంత్ రెడ్డి ని ఎంపీగా గెలిపించిన మల్కాజిగిరి ప్రజలు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట ముదిరాజ్, రాజు, చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం హనుమంతరావు ఇంట్లో సమీక్ష



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** మే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ డ్డి ని గెలిపించుటకు చేపట్టవలసిన చర్యలపై మల్కాజ్గిరి ఎన్నికల ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు తన నివాసంలో ముఖ్య నేతలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ కాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ శోభారాణి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జిలు వజ్రేష్ యాదవ్, బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి, సత్యం, శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలలో అతి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ డ్డిని గెలిపించుటకు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కార్యకర్తలను కలుపుకొని ప్రజలను సమన్వయపర్చాలని నిర్ణయించారు.

## సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగుకు భారీగా తరలిన నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికలు ప్రచార కార్యక్రమంలో బాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపును కోరుతూ ఆదివారం యాప్రాల్ లోని కౌకూర్ లో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ కు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు నేరేడ్ మెట్ డివిజన్ నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, తరలివెళ్లారు.

# మావోయిస్టు హెచ్చరికలతో హై అలర్ట్

### -సరిహద్దు ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు



**మణుగూరు ఏప్రిల్ 28 ( నినాదం న్యూస్) :** మావోయిస్టు హెచ్చరికలతో తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు ప్రారంభించారు. ఎన్నికల నేపథ్యంలో శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ముగించేందుకు పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. చత్తీస్గడ్ రాష్ట్రం కంకేర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్కౌంటర్ తో అతలా కుతలం అయిన మావోయిస్టు పార్టీ ఇప్పుడిప్పుడే కోరుకుంటుంది. కాగా చెంతనే ఉన్న తెలంగాణ రాష్ట్రంపై మావోయిస్టు అగ్రనేతలు దృష్టి సారించినట్లు సమాచారం. ఒకపక్క వరుస ఎన్కౌంటర్లు మరోపక్క లొంగుబాటులతో అతలాకుతలమవుతున్న మావోయిస్టు పార్టీకి తీవ్ర ఎదురు దెబ్బగా మారింది. రెండు రాష్ట్రాల్లో పట్టు సాధించేందుకు మావోయిస్టు పార్టీ వ్యూహం మార్చినట్టు ఇంటిలిజెన్స్ వర్గాల సమాచారం బట్టి తెలుస్తుంది. సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు నక్సల్స్ సమాచారం బయట వ్యక్తులకు తెలియకుండా ఉండేందుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఇప్పటికే చత్తీస్గడ్ రాష్ట్రంలో ఎన్నికలు ముగియడంతో తెలంగాణ రాష్ట్రంపై దృష్టి సారించినట్లు సమాచారం. ప్రతీకార చర్యలో భాగంగా మావోలు పంజా విసరడంతో బీజాపూర్ డిస్టిక్ లో బిజెపి నాయకుడు ఎంపీపీని గొడ్డలితో నరికి చంపారు .తెలంగాణ రాష్ట్రం సరిహద్దులు ఉన్న ప్రాంతాలైన వెంకటాపురం మండలం చర్ల మణుగూరు పినపాక కరకగూడెం తాడువాయి ఏటూరి నాగారం తదితర ప్రాంతాల్లో పోలీసులు దృష్టి సారించినట్లు సమాచారం. మావోయిస్టుల వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసులు గ్రే హౌండ్స్ సి ఆర్ పి ఎఫ్ ధనాలు ముమ్మరంగా గస్తీ కాస్తున్నట్లు సమాచారం. ఎటువంటి పరిస్థితులైన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సరిహద్దు పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేసినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలోకి దింపినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. మావోలు హెచ్చరికలతో బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ మైదాన ప్రాంతాల్లోనే ప్రచారం నిర్వహిస్తూ సాయంత్రం కల్లా ప్రచారం ముగిస్తున్నారు. సరిహద్దునున్న గోదావరి పరివాహక ప్రాంతాల పై పోలీసులు గట్టి నిగా పెంచి తమ ఆధీనంలో తీసుకొని పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల ముందు మావోయిస్టులు ఏదో దుశ్చర్యకు పాల్పడే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అధికార పార్టీ నేతలకు భద్రత కల్పిస్తున్నారు. అధికార పార్టీలో కీలక నేతలు సమాచారాన్ని పోలీసులు గోప్యంగా ఉంచుతూ ఎన్నికల ప్రచారంలో నీడలా భద్రతను కల్పిస్తున్నారు. ఎన్నికలవేళలో మావోయిస్టులు యాక్షన్ టీమ్స్ రంగంలోకి దిగినట్లు సమాచారం రావడంతో సరిహద్దులు ఉన్న ప్రాంతాల పోలీస్ స్టేషన్లో ఎడుల్లా బయ్యారం కరకగూడెం మంగపేట ఏటూర్ నాగారం ప్రాంతాల్లో వాహనాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

### సీఎం నాయకత్వంలో

## రాబోవు రోజుల్లో తెలంగాణ అభివృద్ధిలో అగ్రగామి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకే బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జోరందుకున్నాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఆదివారం నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన బిజెపి నేత విజయ్ కుమార్ తో పాటు పలువురు బిజెపి కార్యకర్తలు శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కూన శ్రీశైలం గౌడ్ నాయకత్వాన్ని బలపరిచేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోవు రోజుల్లో తెలంగాణ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ సృష్టించిన విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే తెలంగాణ కోలుకుంటుందని, పార్లమెంట్ ఎన్నికల తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మిగతా హామీలను అమలుచేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కొడంగల్ రాజకీయంగా జన్మనిస్తే, మల్కాజ్ గిరి ప్రజలు పునర్జన్మనిచ్చారని, అందుకే రేవంత్ రెడ్డి కి మల్కాజ్ గిరి ప్రాంతం అంటే మక్కువ అని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధి ని కాంక్షించే వారంతా కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో సన్నే విజయ్ కుమార్, విష్ణు, ఆది నారాయణ, మినాష్, సాయికిరణ్, శంకర్, లింగం, హరీష్, దయా, నగేష్, మణికంఠ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొబ్బ రంగా రావ్ గారు, రహ్మతుల్లా, వేణుగోపాల్ రాజు తదితరులు ఉన్నారు.

## కరోనా కష్టకాలంలో పేద ప్రజలకు అండగా మోడీ సర్కార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 నినాదం న్యూస్: బంట్వారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జి జనార్ధన్ ఆధ్వర్యంలో బీజేపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది, ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కరోనా లాంటి కష్ట సమయంలో ఉచిత రేషన్ పంపిణీ చేసి ప్రజలను ఆదుకున్నటువంటి ఏకైక ప్రభుత్వం బిజెపి అనీ కరోనా సమయంలో దేశానికి నష్టం వాటిల్లకుండా ప్రజలు అధైర్య పడకుండా కరోనా వ్యాక్సిన్ కనుక్కొని ప్రతి భారతీయునికి ఉచితంగా టీకాలు వేయించి ధైర్యంగా నిలబడ్డ కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా మరోసారి ప్రజలందరూ నిలవాలని దేశంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలన చేస్తున్న బిజెపి పార్టీకి సపోర్ట్ చేస్తూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ యువ నాయకులు కే మహేష్, గోవర్ధన్, సిహెచ్ ప్రభు, జి కాంతు, డి సుదర్శన్, కే శ్రీకాంత్, కే ప్రశాంత్, జి అరవింద్, డి నరసింహులు, కే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవకుడే నాయకుడుగా భావించే నేత ఈటెల రాజేందర్

### -జీడిమెట్ల డివిజన్ పలు కాలనీవాసులతో ఈటెల రాజేందర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** వచ్చే నెల 13న జరగనున్న మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మలిదశ ఉద్యమ నేత మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ను గెలిపించాలని జీడిమెట్ల డివిజన్లోని పలు కాలనీలలో మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంజీడిమెట్ల డివిజన్ పరిధిలో ఎల్.జి అపార్ట్మెంట్స్, వాసవి స్క్వేర్,బి.ఎచ్.ఈ.ఎల్ ఆర్ %ఒ% డి అపార్ట్మెంట్స్ వాసులతో కలిసి బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కరపత్రాలను పంచి ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ మంచికి మారుపేరుగా నిలిచారని, కష్టాల్లో ఉన్న వారని చూస్తే కరిగిపోయి ఆపన్న హస్తం అందించే ఉత్తమ నేత అని అభివర్ణించారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో మోడీ ప్రధానిగా బిజెపి ప్రభుత్వం ఏర్పడితేనే ప్రపంచ దేశాలలో భారత్ కీర్తి ప్రతిష్టలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు స్థానం బిజెపి కైవసం చేసుకోవాలంటే అన్ని వర్గాల ప్రజలు ఆలోచించి ప్రజాసేవే పరమావధిగా, సేవకుడే నాయకుడుగా భావించి పాలన సాగించే ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించి ప్రధానికి కానుకగా పంపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్, మూర్తి, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది





### మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచి ఈ స్థానాన్ని కైవసం చసుకుంటుందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ ప్రగతినగర్ వాసవి లేఅవుట్, బాలాజీ హెూమ్స్ అపార్ట్మెంట్స్ లో మేడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలనీ అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని,ప్రగతి నగర్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని,స్థానిక సమస్యలు అన్నీ పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని వివరించారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి,కోలన్ శ్రీనివాస్ రెడ్డి,ఆవుల జగన్ యాదవ్,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,ఆవుల జగదీష్ యాదవ్,నాగరాజ్ యాదవ్,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి ,నాయకులు ప్రేమ్ కుమార్,బట్ట మురళి, గాలి శ్రీనివాస్,అపార్ట్మెంట్ వాసులు నాయకులు మేడా కల్యాణి,రమేష్ గుప్తా,సత్యనారాయణ రెడ్డి,నాగేశ్వరరావు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం సామాజిక దైవిక కార్యక్రమాలే ధ్యేయంగా సేవలు




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం వారు నిజాంపేట్ లోని శ్ర రేణుకా ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణం లోనీ కమ్యూనిటీ హాల్ నందు విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పులూరిసుబ్బరాయ శర్మ (ప్రముఖ సినీ నటుడు)పి. వి ఎస్ కె చక్రవర్తి (ప్రముఖ హైకోర్టు న్యాయవాది) జి.వంశీ కృష్ణ (శ్రీ డెవలపర్లు) కంభపాటి సుబ్రహ్మణ్య కుమార్(ప్రముఖ సినీ %ఒ% టి వి డబ్బింగ్ ఆర్టిస్ట్) గండూరి అరవింద్(రియల్ ఎస్టేట్ అధినేత) జి ఆర్ కె మూర్తి (ప్రముఖ పారిశ్రామిక వేత్త) ఘంటసాల వెకటేశ్వరరావు (ఘంటసాల సంగీత సదనాలయ)డా, పూడూరి శ్రీనివాస్ రావు (ప్రపంచ గిన్నీస్ బుక్ రికార్డు) శ్రీ ఎం. నరసింహా రావు (ఆధ్యాత్మిక వేత్త)లు హాజరైనారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సుబ్బరాయ శర్మ మాట్లాడుతూ శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం వారు గత మూడు సంవత్సరాలుగా ఎన్నో సామాజిక, దైవిక కార్యక్రమాలు చేస్తున్నారని సంఘ సభ్యులను కొనియాడారు . కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ఆతిథులు మాట్లాడుతూ శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం సభ్యులు సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేపట్టడం ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం సభ్యులు విజయోత్సవ సభకు హాజరైన అతిథులకు, సంఘా సభ్యులకు, ఘనంగా శాలువా, మోమెంటలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు రామవరపు సుధాకర్,పి. ఎస్ శంకర్, న్ వి ఎల్, నరసింహా రావు, కె రామ రావు, మహిళా విభాగం నుండి భువనేశ్వరి,కల్యాణి,రమణి, జయశ్రీ, అనిత,రమాదేవి. మరియు గాయత్రి బ్రాహ్మణా అసోసియేషన్ మియాపూర్ ప్రతినిధులు పి. ఆర్ కె మూర్తి, సోమయాజులు జీ. రాంబాబు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా... పాదయాత్ర చేస్తూ విస్తృత ప్రచారం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఆదివారం వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లో ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా పిట్ల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను తెలియజేస్తూ, రానున్న ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి ఈటల కు మద్దతుగా కార్పొరేటర్ శ్రవణ్ విస్తృత ప్రచారం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వెస్ట్ శ్రీకృష్ణ నగర్ లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా ఆదివారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ఇంటింటికీ తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృత ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ మరొకసారి ప్రధానమంత్రిగా కావాలని కోరుకుంటున్నారని, అలాగే మల్కాజిగిరిలో పెద్ద ఎత్తున పాజిటివ్ ఏర్పడిందని, కచ్చితంగా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం గెలవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి గౌడ్, శరత్ యాదవ్, శివానంద్, రాజు, రవి, రామకృష్ణ, బాలకృష్ణ, రాము, శశాంక్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గెలుపు దేశానికి మలుపు కావలన్న అభ్యర్థి రఘురాంరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్28(నినాదం న్యూస్):**
సీ పీ ఐ, సీ పీ ఎం బలపర్చిన కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం నగరంలోని సీ పీ ఎం జిల్లా కార్యాలయానికి వెళ్ళారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులందరినీ కలిసి కరచలనాలు చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కల్యాణం వెంకటేశ్వ రావు తదితరులతో కలిసి సమావేశమయ్యారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుల సహకారం మరువలేనదని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు దేశానికే మలుపు తిరగాలని, దేశంలో కాంగ్రెస్ అధికారం వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసానిలక్ష్మినారాయణ, తుమ్మల యుగేంధర్, కాంగ్రెస్ నగర కార్యదర్శి మహ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై పడి వ్యక్తి మృతి.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



**మణుగూరు ఏప్రిల్ 28 ( నినాదం న్యూస్) :**
ద్విచక్ర వాహనంపై అత్యంత వేగంగా వెళుతూ రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టి ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి కోమాలకు వెళ్లిన సంఘటన కరకగూడెం మండలం కలవల నాగారం గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి మణుగూరు మండలం విజయనగరం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై బయలుదేరి కరకగూడెం వెళ్లే మార్గంలో కలవల నాగారం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్నట్టు పోలీసులు తెలిపారు ఈ సంఘటనలో ఒకరి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడి అస్వస్థత ఉన్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానిక కరకగూడెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అలాగే మరణించిన వ్యక్తిని కూడా పంచినామ నిమిత్తం మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## పే బ్యాక్ టు సొసైటీ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డా. బాబు రత్నాకర్‌కి ఘన సన్మానం



**ఖమ్మం ఏప్రిల్28, ( నినాదం న్యూస్):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ వైద్యుల సంఘానికి మెడికల్ కళాశాలకి అసిస్టెన్స్ ప్రొఫెసర్ గా మరియు ప్రభుత్వ మాతా శిశు వైద్యశాల సూపరింటెండెంట్ గా సేవలందిస్తూ డా" బుంగా బాబు రత్నాకర్ వారి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా పే బ్యాక్ టు సొసైటీ మరియు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ సందర్భముగా పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు , కనకయ్య , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు గుంతేటి విరభద్రం , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ లు మాట్లాడుతూ... పూలె అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా నిరంతరం పేదలకు వైద్యం అందించుతూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారని , అలాగే ఇప్పుడు అధ్యక్షునిగా ఎన్నికైన నేటి నుండి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల వైద్యం మారుమూల గ్రామాల్లలోని పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ , కందుల విజయ్ , దాసరి శ్రీనివాస్ , కామా ప్రభాకర్ , కళాకారుడు పాగి వెంకన్న , జమ్మి జైపాల్ జి సాయిబాబు , బి మోహన్ రావు , జర్నలిస్ట్ పాగ యోన మిన్ను తదితరులు పాల్గొన్నారు .

## కార్పొరేట్ వ్యతిరేక పోరాటంగా మేడేను నిర్వహించండి

### -మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం ఏప్రిల్ 28, ( నినాదం న్యూస్):**



కార్పొరేట్ రంగం విస్తరించి కార్మిక హక్కులు రోజు రోజుకు హరిస్తున్న వేళ కార్మిక దినోత్సవ మేడేను కార్పొరేట్ వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవాలని ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, ఖమ్మంజిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మోడీ పదేళ్ల కాలంలో అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు హరించివేయబడ్డాయని కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించారని ఆయన ఆరోపించారు. మేడే జయప్రదం కోరుతూ సిపిఐ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన -సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ మోడీ పాలనలో శ్రమ దోపిడీ పెరిగిపోయిందన్నారు. కార్మిక హక్కులను కాలరాయడంతో యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత కరువైందని ప్రసాద్ -తెలిపారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలన్న కార్మిక సంఘాల డిమాండ్ ను మోడీ ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదన్నారు. కార్పొరేట్కు ఊడిగం చేయడమే మోడీ ప్రభుత్వ -లక్ష్యంగా మారిందని అందు కోసమే మోడీ సర్కార్ పని చేస్తుందని ఆరోపించారు. మరోసారి ఈ దేశంలో బలమైన కార్మికోద్యమ నిర్మాణం జరగాలని అందుకు మేడే నాంది పలకాలన్నారు. వాడవాడలా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. కార్మిక, పేద, మధ్యతరగతి వర్గాలను సమీకరించి ఉత్సవాలను జయప్రదం చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు తదితరులు -పాల్గొన్నారు.

# దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూద్దాం

- గెలుపు ముఖ్యం కాదు భారీ మెజారిటీ రావాలి
- అయోధ్య పేరుతో రాజకీయం
- ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం
- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ



**సత్తుపల్లి, ఏప్రియల్ 28 నినాదం న్యూస్:**
సత్తుపల్లి పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విచ్చేశారు. ఈ క్రమంలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ తాను ఖమ్మం జిల్లా స్థానికుడునని పాలేరు నియోజకవర్గం చేగొమ్మ తమ గ్రామమని తెలిపారు. 65 సంవత్సరాలుగా కాంగ్రెస్ వాదులుగా ఉంటున్నామని, మా తండ్రి అయిదు సార్లు అసెంబ్లీ అభ్యర్థిగా, నాలుగుసార్లు పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారని తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, రాబోయే నాలుగున్నర సంవత్సరాలు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు సభ్యులు సలీమా ఖాతూన్ (గఫార్), పదో వార్డు సభ్యులు కంటే.నాగలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు::
ఈ కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ దేశ నాయకుడిగా రాహుల్ గాంధీ వ్యవహరించాలి అంటే రాష్ట్రంలో 15 పార్లమెంట్ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందని, మంచి కుటుంబం నుంచి వచ్చిన ఎం.పి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొంత మంది చేతగాని విమర్శలు చేస్తున్నారు. కష్టాలు ఉన్న, అప్పులు ఉన్న, పరిపాలన విచ్ఛిన్నం అయిన దాన్ని సరిదిద్ది అన్ని గ్యారెంటీలను అమలు చేస్తాం అని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం నాటికి 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేస్తామని ఇప్పటికే సీఎం ప్రకటించారని, రైతుల్లో చిరునవ్వు చూసేందుకు ఎన్ని ఇబ్బందులు ఉన్న రుణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేసి తీరుతామని తెలియజేశారు. సమన్వయంతో వచ్చే వాళ్ళను చేర్చుకోవాలే తప్ప స్వార్థం కోసం, దుర్బుద్ధితో వచ్చే వాళ్ళు మనకు అక్కర్లేదని స్థానిక శాసన సభ్యురాలు కు తెలియకుండా ఏ పనిలో జోక్యం చేసుకోనని, తుది నిర్ణయం ఎమ్మెల్యే దేనని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు సత్తుపల్లి నియోజకవర్గానికి పెట్టింది పేరు, పెద్ద పెద్ద మహానుభావులు ఈ నియోజకవర్గం నుండి గెలుపొందిన వారు ఉన్నారని, వారందరినీ మరిపించే విధంగా శ్రీరాముడి దయతో అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కీర్తి కోసం, ప్రజల కీర్తి కోసం పని చేస్తానని, రానున్న రోజుల్లో వైరా ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లను తెచ్చి లంకాసాగర్ ప్రాజెక్ట్ నింపుతామని, వేంసూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. గోదావరి నీళ్ల తప్ప ఏ పదవులు నాకు ముఖ్యం కాదని, ప్రజలు ఏ అవసరం కోసం గెలిపించారో ఆ అవసరాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉందని అన్నారు.

పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి::
ఈ కార్యక్రమంలో పొంగలేటి మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ని చూడాలనేది ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కల అని అన్నారు. దేశంలోని అన్ని మతాలు కలిసి ఉండే విధంగా, అన్ని దేశాలకు ఆదర్శంగా భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండాలంటే కేవలం అది కాంగ్రెస్ వల్లే సాధ్యమవుతుందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టంలోని హామీలను 10 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం నల్ల చట్టాలను తెచ్చి 800 మంది రైతులను పొట్టన పెట్టుకుందని, బి.జె.పి పార్టీ అంటే రైతు వ్యతిరేక పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. దేశ ప్రధాని మోడీ ఖరీదైన బట్టలతో దేశ, దేశాలు తిరుగుతూ పేదల పొట్ట కొట్టారని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలు దైవంగా భావించే "రాముడు" ని రాజకీయం అవసరాల కోసం వాడుకుంటున్న చరిత్ర బి.జె.పి పార్టీ దేనని విమర్శించారు.

## నాకు ప్రజల సేవే లక్ష్యం : రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
నా సొంత జిల్లా అయిన ఖమ్మం జిల్లాలో నా ప్రజలకు సేవసేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ఖమ్మంలో ప్రచారం చేపట్టారు. 14వ డివిజన్ గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్ల తో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ ఇంటికి వెళ్లి తేనీరు స్వీకరించారు. అదేవిధంగా రాపర్తి నగర్ లోనే కూరగాయల వ్యాపారాలు తో మాట్లాడుతూ ప్రతి షాపు తిరిగుతూ హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రాంగణంలో తోట రామారావు షాపుకు వెళ్లి హస్తం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామం అని, నాది ఖమ్మం జిల్లా అని ఖమ్మంలో ఇల్లు ఉందని ఆయన అన్నారు. ఎంపీగా జిల్లా ప్రజలకు సేవ చేయించుకుంటానని తెలిపారు. ఆయన రాకను స్వాగతిస్తూ కళాకారులు పూలు జల్లుతూ. కోలాట నృత్యం డప్పు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ కుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, రైట్ ఛాయ్ అధినేత మెండం కిరణ్, నాయకులు మియాబాయ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, మల్లెపల్లి సర్పంచ్ బండి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, సాయికిరణ్, తోట ప్రసాద్,షరీఫ్,యోగా గురువు బోస్,వడ్డెబోయిన శ్రీనివాస్ రావు,తాళ్లూరి రాము, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బస్సుయాత్రను విజయవంతం చేయండి : ఎంపీ



**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్28(నినాదం న్యూస్):**
ఈనెల 29,30,మే ఒకటవ తేదీలలో ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో నిర్వహించే రోడ్ షోలకు పెద్ద సంఖ్యలో హాజరు కాగలరు: ఎంపీ రవిచంద్ర.కల్వకుంట్ల చంద్రశేఖర రావు 14 ఏళ్లు మహోద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల వాంఛ అయిన స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానేత అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదేళ్ల పాటు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశం మొత్తం మీద అగ్రస్థానంలో నిలిపిన పాలనాదక్షులు అని ప్రస్తుతించారు.అయితే, అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ నాయకులు ఊదరగొట్టిన వాగ్దానాలకు ప్రజలు కొంత గందరగోళానికి గురి కావడంతో అధికార మార్పిడి జరిగిందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పాలకులు నెరవేర్చకపోవడం, తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నందున ప్రజలకు అండగా నిలిచేందుకు గాను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టారని ఎంపీ వద్దిరాజు వివరించారు.తన యాత్రలో భాగంగా మహనీయులు కేసీఆర్ ఈనెల 29,30,మే ఒకటవ తేదీలలో ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో పర్యటిస్తారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 29వతేదీ వరంగల్ నుంచి బయలుదేరి సాయంత్రం ఖమ్మం చేరుకుంటారని,కాల్వొడ్డు, మయూరి సెంటర్,వైరా రోడ్డు మీదుగా జెడ్పీ చౌరస్తా వరకు బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ రోడ్ షో నిర్వహించి ప్రసంగిస్తారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.అటుతర్వాత ఖమ్మంలో రాత్రి బస చేసి 30తేదీ సాయంత్రం తల్లాడ, జూలూరుపాడుల మీదుగా కొత్తగూడెం చేరుకుని రోడ్ షో నిర్వహించి,ఆ రాత్రి అక్కడ బస చేస్తారని,మే ఒకటవ తేదీన ఇల్లందు మీదుగా సాయంత్రానికి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్ షో జరుపుతారని ఎంపీ వద్దిరాజు వివరించారు.పదేళ్ల పాటు రాష్ట్రానికి సుపరిపాలన అందించిన దార్శనికులు కేసీఆర్ బస్సు యాత్ర, రోడ్ షోలకు పెద్ద సంఖ్యలో హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన గులాబీ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.

## అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం



**కారేపల్లి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఆదివారం సింగరేణి గ్రామంలో టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మండలాధ్యక్షుడు మండేపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ పార్లమెంటు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రత్యక్షంగా బరిలో లేకపోవడంతో రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పనిచేస్తామన్నారు. దీనికి సంబంధించి మండలంలోని గ్రామ శాఖల బాధ్యులు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర పార్టీ ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై చర్చిస్తుందని దానికి అనుగుణంగా మండల స్థాయిలో పనిచేసే తెలుగుదేశం బలాన్ని చాటి చెబుతామన్నారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకొని పక్షంలో మరొకసారి మండల బాధ్యులతో సమావేశం నిర్వహించి అందరి నిర్ణయం మేరకు ఎన్నికలలో పాల్గొంటామన్నారు. పార్టీకి సంబంధించిన పలువురు వ్యక్తులు ఇతర పార్టీలకు సమావేశాలకు హాజరయ్యారని ఇది పార్టీ క్రమశిక్షణ, నియమావళికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లాస్థాయి నాయకుల దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు. ఏది ఏమైనా తెలుగుదేశం ఓటింగ్, కార్యకర్తలు అలాగే చెక్కుచెదరకుండా ఉన్నారని ఈ విషయం మరొకసారి పార్లమెంట్ ఎన్నికల్లో చాటి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచి రమేష్, దుగ్గినపూడి కొండలరావు, చిన్ని శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, రావూరి నాగేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, గంగరబోయిన శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, బండేలి, పాటి వెంకటేశ్వర్లు, సక్రు, రామకృష్ణ, ముప్పారపు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

## మనోహర్ నాయుడును పరామర్శించిన మానవతారాయ్



**పెనుబల్లి ఏప్రియల్ 28( నినాదం న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడును కాంగ్రెస్ పార్టీ నాయకులు మనవతారాయ్, ఓ యూ విద్యార్థి సంఘ నాయకులు కలసి పరామర్శించారు. సత్తుపల్లి జె వి ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నాయకులుగా పనిచేసామని వారి ఇద్దరి మధ్య సంఘిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా సత్తుపల్లిలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘ నాయకులుగా అప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ..... విద్యార్థులతో కలిసి పోరాటం చేయడంలో ముందు వుండి నడిపించినామన్నారు. పెనుబల్లి మండలం యడ్ల బంజర్ గ్రామానికి చెందిన రామిశెట్టి మనోహర్ నాయుడు గత నెల రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మనోహర్ ను అలాగే వారి కుటుంబ సభ్యులు రామిశెట్టి రాజశేఖర్ ను కలసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ.... పార్టీకి కట్టుబడి పార్టీ కోసం పనిచేసే నిబద్ధత కలిగిన వ్యక్తి ఇలా చూడడం బాధాకరమని మనోహర్ నాయుడు త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో మన అందరి మధ్యలోనికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్‌గా మంజుల

**కారేపల్లి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**



పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఇల్లందు అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు కారేపల్లికి చెందిన పగడాల మంజుల నియమితులైనారు. దీనికి సంబందించి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్ బీ.మహేశ్‌కుమార్ గౌడ్ నుండి నియామక పత్రాలు అందుకున్నారు. ఇల్లందు నియోజవర్గానికి పగడాల మంజుల తో పాటు యన్నం శ్రీకాంత్ రెడ్డిలు కోఆర్డినేటర్లుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కోఆర్డినేటర్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందు నియోజవర్గంలో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకవస్తామని ధీమా వ్యక్తం చేశారు..

## చదువుకున్న బడి అమ్మ ఒడి లాంటిది



**కారేపల్లి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శాంతినగర్ ఆశ్రమ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల శాంతినగర్ హాస్టల్లో 2008 బ్యాచ్ విద్యార్థులు గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని భుక్య శివనాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. గత పదహారు సంవత్సరాల తర్వాత కలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మనం చదువుకున్న బడి అమ్మ లాంటిదని కొనియాడారు. ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న మనకు అనేక అటుపోటులు ఎదుర్కొంటూ మన గమ్యాన్ని చేరుకోవడం జరిగిందని గుర్తు చేశారు. కొంతమంది మిత్రులు ఉద్యోగరీత్యా స్థిరపడ్డారని, మరి కొంతమంది మిత్రులు వ్యవసాయ రంగంలో స్థిరపడ్డ అప్పటికీ ఇప్పటికీ మన గమ్యాన్ని మనం చేరుకోవాలని మనకి విద్య బోధన ఎప్పటికీ గుర్తు వస్తూనే ఉంటాయని తెలియజేశారు. విద్యను ఉచితంగా బోధించాలి గాని ఇనాటి తరం విద్యను కొనుగోలు చేయడం బాధాకరమని, అందరూ మంచి వాతావరణంలో సంతోషంగా ఉండాలని, మంచి విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీచర్లు అజ్మీర నాగేశ్వరరావు, కొర్ర చందర్, సుమన్, లకావత్ శ్రీరామ్, బావు సింగ్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు ఆరవ్వే మంది పాల్గొన్నారు.

## గురవమ్మ తల్లికి ఘనంగా బోనాలు

### -ముగిసిన గురమ్మ తల్లి జాతర

### -పేరేపల్లిలో బోనాలు సమర్పించిన మహిళలు



**కారేపల్లి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో ఈనెల 22 నుంచి ప్రారంభమైన గురువమ్మతల్లి, గోపయ స్వామి వారి జాతర ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు రోజు గ్రామస్థులు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం బోనాలు సమర్పించారు. జాతర నిర్వహణకు సహకరించిన వారికి ఆలయ చైర్మన్ పుట్ట నాగేశ్వరరావు, ఆలయ నిర్వహక కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నాను. జాతర జరిగిన ఐదు రోజులపాటు పేరేపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది..

# దేశానికి పట్టిన మోడీ గ్రహణం వదిలించాలి

- లౌకిక శక్తులను గెలిపించాలి
- నేడు మిర్యాలగూడలో సీపీఎం పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశం
- విలేకరుల సమావేశంలో జూలకంటి




**మిర్యాలగూడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
దేశానికి పట్టిన మోడీ గ్రహణం వదిలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ ప్రజల సంపదను కొద్దిమంది బడా వ్యాపారులకు అప్పజెప్పి దోచుకుతిన్నారని, ఇప్పుడు దొంగే దొంగ దొంగ అనే రీతిలో దయ్యాలు, వేదాలు అల్లుతూ మోడీ వ్యవహారం ఉన్నదని ఆరోపించారు. దేశంలో మోడీ పీడ తొలగించేందుకు ఇండియా కూటమి పనిచేస్తున్నదన్నారు. మోడీ మరోసారి గెలిస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, ప్రజాస్వామ్యం ఖుని అవుతుందన్నారు. రాముడి, మతం పేరుతో ప్రజల్లో ఐక్యతను దెబ్బతీసి రాజకీయకంగా లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర సరుకుల, పన్నుల ధరలతో ప్రజలు అల్లడిపోతున్నారన్నారు. 60 లక్షల కోట్ల విలువ చేసే ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి ధారాదత్తం చేసారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మతం పేరిట మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ లో చేరితే అంతా నిజాయితీ పరులు అవుతున్నారని, ఆ పార్టీలోనే అత్యధిక మంది అభ్యర్థులపై అవినీతి, అక్రమాలు, క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. 10 ఏండ్ల కాలంలో మోడీ దేశాన్ని అభివృద్ధి చేయకుండా అప్పుల్లో నెట్టారన్నారు. కేవలం మాటలతో కాలం వెళ్లదీసే బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలో ఓడించాలన్నారు. ప్రజలు చైతన్యవంతులై పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ నెల 29 న మిర్యాలగూడలో పార్లమెంట్ స్థాయి సీపీఎం విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, రేమిడల పరుశురాములు, కోడిరెక్క మల్లయ్య, పాల్వాయి రాంరెడ్డి, దేవయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ రావాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నదని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ ఈరోజు భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో అభిప్రాయపడ్డారు. మోడీ పాలనలో సమాఖ్య స్ఫూర్తికి భంగం కలిగిందని, మరోసారి అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని కూడా తిరగరాస్తారని ప్రజల ఆందోళన చెందుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రజాస్వామ్యాన్ని రక్షించే విధంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని సామాజిక, రాజకీయ,ఆర్థిక హక్కులను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. నియంతృత్వ ప్రభుత్వానికి మరొకసారి పట్టం కడితే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు గల్లంతయిపోతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ సంగని మల్లేశ్వర్, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దయాల సుధాకర్, న్యాయవాదుల జేఏసీ కన్వీనర్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ సోమ రామమూర్తి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, బీసీ న్యాయవాదుల సంఘం నాయకులు పిల్లి కార్తీక్, దుగ్గి అచ్యుత్ కుమార్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి బీనవేణ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కేసముద్రం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
మండలంలోని గీతాంజలి హైస్కూల్లో 1999 ం 2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం గీతాంజలి హై స్కూల్లో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గురుజాల శేఖర్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, పుడకంటి సతీష్, బూర స్వప్న, జోష్ణ, తోకల శ్రీలత, సింగారపు కవిత, తమ్ముడుబోయిన రాజు, నాన్నబాల రమేష్, డోలి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆనేపురం నాగేంద్రస్వామి వార్షికోత్సవం

- భక్తులు కోరిన వరాలు ఇచ్చే దేవుడు నాగేంద్రస్వామి
- భక్తులతో కిటకిటలాడిన నాగేంద్ర స్వామి ఆలయం
- ఆలయ చైర్మన్ గుగులోత్ అమ్మ నాయక్





**డోర్నకల్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఆనేపురం నాగేంద్రస్వామి 23వ వార్షికోత్సవ వేడుకలను ఆధివారం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చైత్ర మాసం బహుళ పంచమి రోజు ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మ నాయక్,ఆలయ నిర్వాహకులు,భక్త మండలి సభ్యులు ఆలయ వార్షికోత్సవాన్ని అంగరంగా వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా ముందుగా ఆలయంలో ఆనేపురం గ్రామ పురోహితులు బైరోజు యాకాంబ్రాచార్యులు, రాగి ,నితిన్చార్యులు ఆధ్వర్యంలో ప్రభాత సేవ,అభిషేకం,గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్వికరణ, యాగశాల ప్రవేశం,నవగ్రహ, మూలమంత్రహవనం, అష్టదిక్పాలక బలి ప్రధానం, పూర్ణాహుతి, మహానివేదన, సాయంత్రం బండ్లు తిరుగుట,స్వామివారి ఏకాంత సేవ కార్యక్రమాలు,మహా మంహళ హారతి, శయన హారతి తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మ నాయక్, కాంతమ్మ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా జరిగే జాతరకు చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాల నుంచి వందలాది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో బండ్లు - తిరుగుట (ప్రభ బండ్లు) కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. జాతర సందర్భంగా పోటెత్తిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గుగులోతు అమ్మ నాయక్ మాట్లాడుతూ భక్తులకు వరాలిచ్చే దేవుడిగా ఆనేపురం నాగేంద్రస్వామికి పేరుందని తెలిపారు. స్వామివారి దయతో సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషంతో సుభిక్షంగాఉండాలనిఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయానికి ప్రహరి గోడ,గేట్లు,బోరు, నాపరాళ్లు వేయుటతో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం కోసం భక్తులు,దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త మండలి సభ్యులు,భక్తులు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడే సంఘటన సదస్సును విజయవంతం చేయండి

- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో సాయంత్రం మూడు గంటలకు మేడే సందర్భంగా మేడే సంఘటన విజయాలు అనే అంశం పై సదస్సు జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ చికాగో నగరంలో మొట్టమొదటిసారి పని గంటల విషయంలో కార్మికులు తిరుగుబాటు చేశారని ఆ తిరుగుబాటే మేడేగా జరుపుకుంటున్నామని అన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న మేడేను నూతన కార్మికులకు తెలియజేసే విధంగా మేడే సంఘటన విజయాలు పై ఈ సదస్సు నిర్వహిస్తున్నామని రమేష్ తెలిపారు. సుమారు 600 నుండి 800 మంది కార్మికులు ఈ సదస్సుకు హాజరవుతున్నారని తెలిపారు. కావున కార్మికులు నాయకులు కార్యకర్తలు, నూతన సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అట్లాగే బుధవారం జరిగే మేడేను అన్ని మైన్స్ ల పై మేడే జెండాలను ఆవిష్కరించి ఘనంగా మేడే వేడుకలను నిర్వహించాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి లు గురుజేపల్లి సుధాకర్ రెడ్డి, మధు గాని విజేందర్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ సప్ప కృష్ణమూర్తి, తాళ్ల పోషం కుడుదుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఉజ్జిని నరేందర్ రావు



**చింతపల్లి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని జిపిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన కోట్ల నరేందర్ రావు, కళమ్మ ల కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఉజ్జిని నరేందర్ రావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగమల్ల యాదగిరి , ఉజ్జని అనిల్ ,ఆదిరాల కృష్ణయ్య, కంబాలపల్లి సైదులు, గునమోని జంగయ్య , తూళ్ళ రమేష్ , కోట్ల రాజేందర్ రావు , నడింపల్లి వేణు ,కుమార్ , ఎస్ కె.రహీం , బి ఆర్ ఎస్.నాయకులు ఉజ్జని రఘురామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన రేగొండ మండలంలో చోటు చేసుకుంది. రేగొండ ఎస్ఐ శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఈదునూరి రాజు అనే వ్యక్తి గత 12 స%శీ%త్సరాల క్రితం పెళ్లి చేసుకున్నాడు కాగా భార్యతో గత ఐదు సంవత్సరాలుగా భార్యతో కలహాలు జరుగుతున్నాయి అదే క్రమంలో రాజు మద్యానికి బానిసై మద్యం మత్తులో తన అమ్మమ్మ గ్రామం రేగొండ మండలం దామరంచ పల్లి గ్రామానికి గురువారం రోజు వచ్చాడు తన మేన మామ సోమేల్ ఇంటికి మద్యం తాగి వెళ్ళాడు మేన మామ అన్నం తింటువు రా పిలవగా మళ్ళీ వస్తాను అని చెప్పి శుక్రవారం రోజు మండలానికి చెందిన చెన్నప్పూర్ గ్రామ సమీపంలోని భారత్ పెట్రోల్ పంప్ ఎదురుగా మృతి చెంది ఉన్నాడని కొంత మంది బాటసారులు తెలిపిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి మృతుని వివరాలు సేకరించినట్లు తెలిపారు కాగా మృతుడు రాజు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై శ్రీలత తెలిపారు కాగా మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నట్టుగా వివరించారు.



## మేడేను విజయవంతం చేద్దాం



**కోదాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను విజయవంతం చేద్దామని సిఐటి మండల ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ల ఉపేందర్ అన్నారు . ఆదివారం మండల పరిధిలోని వేణుగోపాలపురంలో ఆ సంఘ నూతన గ్రామ కమిటీని ఎన్నుకొని ఆయన మాట్లాడారు . వివిధ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుంచి వచ్చే సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. కార్మికులు అందరూ ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు . కార్మికుల సమస్యల పరిష్కారంలో సిఐటియు ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు .మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సిఐటి ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని ఆయన పిలుపునిచ్చారు .ఆ సంఘ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడుగా నార్ల శీను, ఉపాధ్యక్షుడిగా కోళ్లపూడి వెంకన్న ,కార్యదర్శిగా కొచ్చర్ల వీరస్వామి ,కోశాధికారిగా, చెవుల కృష్ణ కమిటీ సభ్యులుగా ఎద్దుల శ్రీను, శేఖర్, గోలి రామకృష్ణ ,నార్ల వెంకన్న, ఆంజనేయులు ,నాగేంద్రబాబు, క్రాంతి కుమార్ ,రాములను ఎన్నుకున్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి

**చింతపల్లి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**



మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన శుభకార్యాలలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని మదనాపురం సమీపంలోని ఫంక్టన్ హాల్ లో కుర్మేడు గ్రామానికి చెందిన పొలమోని తిరుపతమ్మ యాదయ్యల కుమార్తె అపర్ణ, సాయి కుమార్ వివాహం వేడుకల్లో,కుర్మేడు గ్రామానికి చెందిన కుర్మేటీ లక్ష్మి దేవి, వెంకటరమణల కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో, మండల కేంద్రములోని సాయి రాఘవేంద్ర పంక్షన్ హాల్ లో నసర్లపల్లి గ్రామానికి చెందిన పంబలి పుష్పలత రాజ్ కుమార్ ల కుమారుడు రుద్వేద్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమేడ్ ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, డీలర్ వెంకటయ్య,బిఆర్ఎస్ నాయకులు ఓరుగంటి యాదయ్య, కుంభం శ్రీశైలం గౌడ్,మేకల వెంకటయ్య యాదవ్,నాదిరి శ్రీశైలం,ఎర్ర జగన్, సిమర్ల కృష్ణ యాదవ్, చిట్టెమ్మ పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులపై దాడులను ఖండిస్తున్నాం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
అన్యాయంగా ఆర్ఎంపీ పీఎంపీలపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ చేస్తున్న దాడులను ఖండిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో ఆర్ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఎంపీ పీఎంపీ ద్వితీయ మహాసభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ఎంపీ లు పల్లెలకు పట్టుకొమ్మలని వారి సేవలను కొనియాడారు. గ్రామాల్లో రాత్రి పగలు తేడా లేకుండా డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా సేవ చెయ్యడం కండ్లార చూసినట్లుగా జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కరోనా విపత్తు సమయంలో గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివన్నారు. ఆర్ఎంపీ ల న్యాయమైన డిమాండ్ల కొరకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి అసెంబ్లీలో కొట్లడుతానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీ లకు శిక్షణ ఇప్పించి వైద్యం చెయ్యడానికి అర్హత పత్రాలు అందించి గ్రామ సేవకులుగా పేరు తెస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ఇల్లు లేని పేద వైద్యులకు మొదటి విడతలో ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కట్టంగూరి రామ్ నరసింహరెడ్డి, ఆర్.ఎం.పి పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ ఎన్ హరిబాబు, రాష్ట్ర చైర్మన్ నీతి రాజేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, ముఖ్య సలహాదారు వెంకటేశ్వరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటోజు వెంకటనారాయణ,నాయకులు వంగ కుమారస్వామి,బూర్గుల రాజేశ్వరరావు,నాగూర్ల సంతోష్ రావు,రవీంద్ర చారి, వెంకన్న,బెజ్జంకి రవీందర్,దొంతుల మనోహర్, రాజమౌళి, విజయకుమార్, రాజలింగం,భూపాలపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు ఏరుకొండ సాంబయ్య, చైర్మన్ లక్ష్మీనారాయణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి బాల రాజు,కోశాధికారి రమేష్, జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్ కూతురు రమణ,ఉపాధ్యక్షులు బొద్దుల సంతోష్,చేపూరి రాజేందర్, కట్ట నరసింహ చారి,కుమార్ యాదవ్, రఘుపతి, అశోక్, కిషన్,కుమార్ గౌడ్,,సత్తనపల్లి శ్రీధర్,బోయిని రాజు ఆయా మండల అధ్యక్ష కార్యదర్శులు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు ఏర్పాట్లు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ ఏర్పాట్లు ముమ్మారంగా సాగుతున్నాయి. ఈనెల 30 మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. కాగా రెండు రోజుల నుండి ఏర్పాట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తూ పనులను ముమ్మారంగా చేస్తున్నారు. రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన సుమారు 20 ఎకరాల్లో బహిరంగ సభను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధం చేశారు. పరకాల భూపాలపల్లి, నియోజకవర్గాల ప్రజలు ఈ సమావేశానికి తరలిరానున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మండలంలోని ముఖ్య నేతలంతా ఏర్పాట్లలో మునిగి తేలుతున్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి..



**పరకాల, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
పరకాల మండలం నాగారం గ్రామంలో ఏడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ. శ్రీ కంఠమహేశ్వర. శ్రీ సూరమాంబ. శ్రీ మైసమ్మ తల్లి .విగ్రహ ప్రతిష్టాపన కల్యాణ మహోత్సవ వేడుకలు నాగారం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుచున్నది. ఆరవ రోజు జల బిందెల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వాదాలతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు ఏరుకొండ సంతోషం మార్క శ్రీనివాస్ నాగారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి స్రవంతి దంపతులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున రేణుక ఎల్లమ్మ పండుగ చేసుకోవడం ఊరు మొత్తం పండుగ వాతావరణం నెలకొనడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు గౌడ సంఘం నాయకులు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని నివేదికల రూపంలో పంపించాలి



**కోదాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని స్థానిక ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో పంపాలని నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ అన్నారు. ఆదివారం కోదాడ రామాపురం చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేశారు. ఇతర రాష్ట్రాల నుండి మద్యం డబ్బు చట్ట వ్యతిరేకంగా రవాణా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థుల ప్రచార వ్యయాలు ఎన్నికల నియమాలని అనుసరించి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ ఉన్నారు.

## శ్రీకంఠమహేశ్వర స్వామిని దర్శించుకున్న కిసాన్ పరివార్ అధ్యక్షులు



**డోర్నకల్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
డోర్నకల్ నియోజవర్గం చిన్న గూడూరు మండలం,గుండంరాజు పల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి -సూరమాంబ దేవి కళ్యాణ మహోత్సవానికి యువ దలపతి - కిసాన్ పరివార్ అధినేత ముఖ్య అతిథిగా హాజరై కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు భూపాల్ నాయక్ కు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవానికి 1,00,116 /- రూపాయలు మహోత్సవ కార్యక్రమానికి విరాళం ప్రకటించారు. వారితో పాటు లంబాడీ హక్కుల పోరాట సంఘం లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,భూపాల్ నాయక్ టీమ్ సభ్యులు మరిపెడ మండల అధ్యక్షులు ఏడెల్లి వెంకన్న%ఁ%కారంపురి వెంకటేశ్వర్లు.సీరోలు మండల అధ్యక్షులు విష్ణు నాయక్,కురవి మండల అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్,చిన్నగూడూరు మండల అధ్యక్షులు శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలో వారివెంట గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు ఉన్నారు.

## మోసపూరీత పార్టీలను బొంద పెట్టండి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- మోడీని చూసి ఓటేస్తే ఇక్కడ కేడీ గెలుస్తాడు
- బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**



సాధ్యం కానీ హామీలను ఇచ్చి నేరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ సీ. ఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ పై ఒట్ల మీద ఒట్లు వేసుకొంటూ హామీల నెరవేర్చే డేట్లను మార్చేది మారుస్తున్నాడని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామం లో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్లో ఆయన మాట్లాడారు. 100 రోజుల్లో హామీలన్నింటిని అమలు చేస్తామని చెప్పి 145 రోజులు పూర్తి అవుతున్న హామీల అమలు అందని ద్రాక్షే అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఋణ మాఫీ డిసెంబర్ 9 న చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి 9 తేదీలు ఐదాసారి వచ్చి వెళ్ళిపోయిందని ఆయన కాంగ్రెస్ వాళ్లకు గుర్తు చేశారు. రూ.4000 పెన్షన్, కల్యాణలక్ష్మి తులం బంగారు, రైతు బంధు, రూ. ఋణ మాఫీ, రైతు బోనస్ రూ.500 ఇలా ఒక్కటా 420 హామీలు ఎటు పోయాయాని ఆయన ప్రశ్నించారు.

**మోడీని చూసి ఓటేస్తే ఇక్కడ కేడీ గెలుస్తాడు**

జిల్లాలోని ప్రజలు అక్కడ ఉండే మోడీని చూసి ఓటు వేస్తామంటే మీ ఓటు ఇక్కడ కేడీని గెలిపిస్తుంది అని ప్రజలు అప్రమత్తంగా ఉంది ఆలోచించి ఓటు వెయ్యాలని అభివృద్ధిని కాంక్షించే కారు గుర్తుకు ఓటు వెయ్యాలని బీయర్ఎస్ ఎం. పీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.అరవింద్ లాంటి మోసకారులను నమ్మి ఓటేస్తే అంతే సంగతులాన్నారు.పసుపు బోర్డు తెస్తానని మోసం చేయడమే కాకుండా జిల్లాలో ఎక్కడ ఏమి చేసింది లేదన్నారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ శ్రేణులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**



భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం జానకంపేట కు చెందినటువంటి ఎంపీటీసీ, ఎడపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంద సంజీవ్ కుమార్ మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదు

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**కాటారం, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజా కోర్టులో పరాభవం తప్పదని ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలోని పలిమెల మండలం పంకేన గ్రామంతో పాటు మహాముత్తరం మండలం బోర్లగూడెం గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర పరిశీలకులు ఓరుగంటి రమణారావుతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మొదటగా పలిమెల మండలం పంకెన గ్రామం వద్ద నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారికి స్వాగతం పలికి పెద్దఎత్తున బైక్ ర్యాలీని నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేవుళ్లను అడ్డం పెట్టుకొని పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దొంగ ఒట్లు వేస్తుందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామ అభివృద్ధికి నిదర్శనమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి గెలిపిస్తే ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడదానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేసి మళ్లీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నారని అన్నారు. మన ఊరు మనబడి, కొత్త జిల్లాలు, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీలు, రోడ్లు, తాగునీరు అన్ని సంక్షేమ పథకాలను కేసీఆర్ తీసుకువచ్చి తెలంగాణను ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంట పొలాలకు సాగునీరు అందక పోవడం, కరెంటు కోతలు, రైతుల ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ ల ఆత్మహత్యలు మొదలయ్యాయని విమర్శించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎక్కడున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణలో సాగు నీరు అందక పోవడంతో 20 లక్షల ఎకరాల పొలాలలో ఎండిపోయాయని పేర్కొన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎంతో కృషి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు వేయమని అడగడానికి వచ్చిన సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలు ఏమయ్యాయని ఎందుకు ఇవ్వడం లేదని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డీఎస్సి పెట్టి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కనీసం ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఈ సమయంలో ప్రశ్నించే నాయకుడు ఎంతో అవసరమని, ప్రశ్నించే



వారిపై పోలీసులతో కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లను వాడుకోవడానికి, వారి ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే వివేక్ కుటుంబం రాజకీయాల్లోకి వస్తుందని కార్పొరేట్ నాయకులకు ప్రజా సమస్యలు ఏ విధంగా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ సారీ పార్లమెంటు ఎన్నికల్లో సామాన్య వ్యక్తిగా, సింగరేణి కార్మికుడిగా ఎంతో రాజకీయ అనుభవం కలిగిన తనను గెలిపిస్తే ప్రభుత్వంతో పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరికి వినతి పత్రం అందజేసిన ఆర్ఎంపీలు



**పరకాల, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో ఇటీవల ఆర్ఎంపీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి - పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో కలిసి ఆర్ఎంపీలపై దాడులను నిలిపి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ స్థానిక హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ కి ఫోన్ చేసి వివరాలు కనుక్కొని దీనిపై పూర్తిస్థాయిలో నివేదిక తనకు అందజేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది.అంతవరకు ఎటువంటి దాడులకు పాల్పడరాదని వారికి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో ప్రథమ చికిత్స చేసి ప్రజల ప్రాణులు కాపాడేది స్థానిక ఆర్ఎంపీ లేనని గుర్తు చేశారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స వరకే చేస్తున్నారని అది మాకు అవగాహన ఉందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండివారి ప్రాణాలను రక్షించేది ఆర్ఎంపీ లేనని వీలైనంత వరకు ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి మరియు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్ఎంపీల సమస్యలు పరిష్కారం అదేవిధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడివెండి రమేష్, కోశాధికారి కర్రు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్,ఉపాధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్, కోశాధికారి మార్త సురేష్, సలహాదారుడు కుసుమ శోభన్ బాబు, సంఘ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపిలు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

- 50 మంది కాంగ్రెస్‌లో చేరిక...



**పరకాల, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
పరకాల నియోజకవర్గం గీసుగొండ మండల కేంద్రానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మహిళలు,కార్యకర్తలు గీసుగొండ గ్రామా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసం లో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు,పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లు మరియు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ లు , ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ,మరియు ఆరోగ్య శ్రీ 10లక్షలు,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ త్వరలోనే ఇందిరామ్మా ఇండ్లు,2లక్షల రుణమాఫీ ఇతర హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుంది అని అన్నారు,కాంగ్రెస్ పార్టీ కి వోట్ వేయించి కాంగ్రెస్ పార్టీ ఓటు శాతం పెంచాలని పార్టీ లోచేరిననాయకులకు,మహిళలకు,కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ లను ప్రజల లోకి తీసుకెళ్ళి మన వరంగల్ పార్లిమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమురరెడ్డి,గీసుగొండ గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దౌడు ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ దౌడు భరత్, మరియు యూత్ అధ్యక్షులు అబిలాష్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలకు పెట్టింది పేరు

- ఇంటింటి ప్రచారంలో నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలు లకు పెట్టింది పేరని ఆ పార్టీ నాయకులు నింగి నేలను కూడా తమ అక్రమాలను అవినీతిని వదిలిపెట్టలేదని నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్ విమర్శించారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని 38వ డివిజన్ పరిధిలో 131, 132 బూత్‌లో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో అరవింద్ పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. అందుకే దేశవ్యాప్తంగా ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వం కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. ఇటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ అందిస్తామని ఎన్నికల ముందు ప్రచారాలు చెప్పిన ముఖ్యమంత్రి ఆగస్టు 15 ప్రకటిస్తామని చెబుతూ మరోసారి రైతులను



మోసం చేసే కుట్ర పన్నుతున్నారని అన్నారు. తాము ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరు కూడా మోడీకి తమ ఓటు అని తాము అడగకముందే చెబుతున్నారని ఇందుకు నిదర్శనమే బిజెపి పార్టీ అవినీతిరహిత పాలన అద్దం పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పంచ రెడ్డి ప్రవళిక, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రవరంలో ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన

**కోదాడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
కోదాడ మండల పరిధిలోని ఎర్రవరంలో నూతనంగా నిర్మిస్తున్న మాదిగ కులస్తుల ఆరాధ్య దైవమైన సత్తెమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాషబోయిన భాస్కర్రావు వారి తల్లిదండ్రులు జానకిరామయ్య. అనసూర్యమ్మల జ్ఞాపకార్థం రూ.2లక్షలను విరాళంగా అందజేశారు. అదే విధంగా తాజా మాజీసర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు ముత్యాలమ్మ ఆలయ నిర్మాణం చేయించనున్నారు. ఆదివారం ఆ ఆలయా నిర్మాణాలకు పూజలు చేసి



శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతు గ్రామంలో నిర్మించే ఆలయ అభివృద్ధికి తమవంతుగా సహాయసాకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాదిగ కులపెద్దలు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ స్థలం ఏర్పాటు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
తెలంగాణ ముఖ్యమంత్రి అరేవంత రెడ్డి హెలిక్యాప్టర్ దిగేందుకు స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈనెల 30న రేగొండలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసిన సంగతి విధితమే. కాగా హెలిప్యాడ్ దిగేందుకు స్థలాన్ని చదును చేసి సీసీతో వేశారు. చుట్టుపక్కల భారీ కేంద్ల తో రక్షణ ఏర్పాటు చేశారు.

# ఓటర్లను మభ్య పెట్టేందుకు తెరపైకి గల్ఫ్ బోర్డ్

- చక్కెర ఫ్యాక్టరీ కి గల్ఫ్ బోర్డుకు ఎన్నికలకు ఏమి సంబంధం..?
- 75 ఏళ్ల జీవన్ రెడ్డి పనికిమాలిన రాజకీయాలు మానుకోవాలి
- నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
ఎన్నికల వేళ గల్ఫ్ బోర్డు పేరిట ప్రజలను మభ్య పెట్టే యత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో గుర్తుకురాని గల్ఫ్ బోర్డు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుర్తొచ్చిందా అని బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ఉన్న ఊరిలో ఉపాధి లేక పొట్ట చేత పట్టుకొని ఎడారి దేశాలలో ఉపాధి పొందుతున్న గల్ఫ్ కార్మికుల గోస కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు గుర్తొచ్చిందా అని నిజామాబాద్ ఎంపీ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన లోనే ప్రజలకు ఉపాధి కరువైందని అందుకే పొట్ట చేత పట్టుకొని గల్ఫ్ దేశాలకు వెళుతున్నారని ఇది ముమ్మాటికి కాంగ్రెస్ చేసిన పాపమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారా కేవలం ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తుందని అరవింద్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలలో గల్ఫ్ బోర్డ్ తెస్తామని చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తామని ఓటర్లను మభ్యపెడుతోందని అన్నారు. రెండు కూడా రాష్ట్ర పరిధిలోని అంశాలని జీవన్ రెడ్డికి 40 ఏళ్ల రాజకీయంలో గల్ఫ్ బోర్డు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందుకు చక్కెర ఫ్యాక్టరీ తెరిపించలేదని యువతకు ఉపాధి అవకాశాలు చూపించారా అని ప్రశ్నించారు. జీవన్ రెడ్డి పనికిమాలిన రాజకీయాలను మానుకోవాలని సూచించారు. చక్కెర ఫ్యాక్టరీని సెప్టెంబర్ 17న పెరగాల్సిన అవసరం ఏముందని, గల్ఫ్ బోర్డుకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధం ఏమిటని వాటిని రాష్ట్ర ప్రభుత్వమే ముందే ఏర్పాటు చేయొచ్చు కదా అని ఈ విషయం జీవన్ రెడ్డికి తెలియదా అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఇండియన్ పీపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుల కోసం గల్ఫ్ దేశాల్లో పని చేస్తుందని అన్నారు దేశంలోని 14 రాష్ట్రాలకు సంబంధించిన గల్ఫ్ వాసుల కోసం ఐపిఎఫ్ 24 గంటలు సేవలు



అందిస్తుందని అన్నారు. గల్ఫ్ దేశాల్లో ఎవరికైనా కష్టాలు ఉన్న ఎలాంటి సమస్యలు ఉన్న ఉచితంగా వైద్య సేవలతో పాటు న్యాయ సేవ సలహాలు అందిస్తున్న విషయాన్ని సంస్థ ప్రతినిధి జితేంద్ర ద్వివేది తెలిపారు. కరోల కాలంలో 8 విమానాల ద్వారా ప్రవాస దేశాల్లో ఉన్న వారిని ఇండియాకు రప్పించారని గుర్తు చేశారు. అందులో తెలంగాణలో ఎంతోమంది ఉన్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వెలిచాల వారసుడిగా మీ ముందుకు వస్తున్నాను..

- ఒకసారి అవకాశం ఇవ్వండి
- కరీంనగర్ గడ్డ కాంగ్రెస్ అడ్డా..
- కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల
- కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేసిన రాజేందర్ రావు



**కరీంనగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
కరీంనగర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని, తన తాతల కాలం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున వివిధ పదవులు అనుభవించి, నువ్వు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఘనత వెలిచాల కుటుంబానికి ఉందన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి 50,000 పైచిలుకు మెజారిటీ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉదయం కొత్తపెల్లి కరీంనగర్ రూరల్ మండలాల్లో రాజేందర్ రావు కార్నర్ మీటింగుల్లో ప్రసంగించారు. తన తండ్రి వెలిచాల జగపతిరావు కరీంనగర్ అభివృద్ధికి సేవ చేశారని, కరీంనగర్ ఉన్నప్పుడు పొద్దున్నే లేచి లుంగీ కట్టుకొని మరి ఈ రెండు మండలాల్లోని వివిధ గ్రామాలకు నడుచుకుంటూ వెళ్లేవారని గుర్తు చేశారు. ఇక్కడ ప్రజలకు సుపరిచితుడ్ని అని, తన కుటుంబం మీద ఉన్న అభిమానంతో ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి తన గెలుపుకు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ ఒకరిద్దరు టిఆర్ఎస్ బిజెపిలకు మొగ్గ చూపేటట్లయితే దయచేసి ఒకసారి ఆలోచించాలని, గడిచిన పదేళ్లలో కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రజలను పెట్టిన ఇబ్బందులను గుర్తు తెచ్చుకోవాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కవని, మొఖం చూపించుకునే చేతకాక రాముని బొమ్మను చూపించి ఓట్లు దండుకోవాలనుకుంటున్న బిజెపి ఊటకపు మాటలను నమ్మే పరిస్థితిలో ఇక్కడి ప్రజలు లేరని పేర్కొన్నారు. తొలుత కొత్తపెల్లి మండలంలోని బావుపెట్ గ్రామంలో గల మార్కెట్లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బావుపేటను మండలంగా ఏర్పాటు చేసే విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సీఎంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతంలో ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి తన సొంత ఖర్చుతో ప్రణాళిక రూపొందిస్తానని, ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు ఎలుగందుల శివుడు, విగ్నేశ్వర స్వామి, నరసింహ స్వామి దేవుళ్ళ మీద ప్రమాణం చేశారు. అనంతరం కొత్తపెల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్ షోలో మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు కొత్తపెల్లిలో పట్టుమని పదిమంది మనుషులు కూడా తెలియదని, ఒక్కరినైనా గుర్తుపట్టలేరని అందుకే బిహారీస్ గురించి ఆలోచించా ల్సిన అవసరం కూడా లేదన్నారు. బండి సంజయ్ ఏడాదికి ఐదు కోట్ల చొప్పున వచ్చే ఎంపీల్యాడ్స్ నిధులలో మొత్తం 25 కోట్లకు గాను ఐదు కోట్లను కూడా ఖర్చు చేయలేని దద్దమ్మ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్‌కి జ్ఞానం, విజ్ఞానం, పరిజ్ఞానం ఏ ఒక్కటీ లేదని, ఏ డిపార్ట్మెంట్లో ఎవరు పని చేస్తారో కూడా తెలియని సన్నాసి అని ఎద్దేవా చేశారు. దేశంలో బిజెపి ఓటమి భయంతో మతకల్లోలాలు సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి మీద రాజకీయం చేసే బిజెపిని పాతాళంలోకి తొక్కేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో రోడ్ షో లో ప్రసంగించారు. 2014 ఎన్నికల్లో ప్రచారం చేసిన బండి సంజయ్ నామినేషన్ కోసం తన భార్య మెడలోని పుస్తెల అమ్మినట్టు చెప్పారని, ఆ తర్వాత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా ఒక్కో దఫా 100 కోట్లకు పైగా ఖర్చు ఎలా పెట్టారని, ఆ స్థాయిలో అవినీతి చేసి, సొమ్ము దోచుకోబట్టే బిజెపి అధ్యక్ష పదవి నుంచి తొలగించిందని ఎద్దేవా చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే మూడేళ్లలోనే సిద్దిపేట కరీంనగర్ హైదరాబాద్ రైల్వే లైను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రాంతానికి బస్సు సదుపాయం సక్రమంగా లేదని చామనపల్లిలో మహిళలు రాజేంద్ర దృష్టికి తీసుకెళ్లగా, రవాణా మంత్రి పొన్నాల ప్రభాకర్ అన్నతో మాట్లాడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ, రోహిత్ రావు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు, వెలిచాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో మన మెడికల్స్‌ను ప్రారంభించిన బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
నగరంలోని జ్యోతి నగర్ లో శివ టాకీస్ కాంప్లెక్స్ లో ఈరోజు మన మెడికల్స్ ను మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ నగర మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అజిత్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలందరూ ఆరోగ్యంగా పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యం బాగుంటేనే మనం ఎదైన సాధించవచ్చును అన్నారు.మెడికల్ ఫీల్డ్ ను కూడ ఒక సామాజిక కోణంతో చూడాల్సిన అవసరం ఉందని ఎందుకంటే కరోనా సమయంలో మెడికల్ షాపులలో సిబ్బంది ప్రాణాలకు తెగించి పని చేయడం ద్వారానే మనం ఎక్కువ నష్టాన్ని నివారించ గలిగినామని ఇకముందు కూడ ప్రజలు తమ తమ ఆరోగ్యాల పట్ల వైద్యుల సూచనల మేరకు శ్రద్ధ చూపాలని ఈ ఎండాకాలంలో కూడ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఈరోజు ప్రారంభం అయినటువంటి మన మెడికల్స్ మేనేజ్‌మెంట్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు వరప్రసాద్, పొన్నం అనిల్ గౌడ్ లతోపాటు కార్పొరేటర్ గందె మాధవి మహేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, నాయకులు గాండ్ల చంద్రశేఖర్, మేకల చంద్రశేఖర్ యాదవ్, కర్రె శ్రీనివాస్, శైలేంద్ర కొమరయ్య, ప్రదీప్, శ్రీధర్, రమేష్, సుశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో జరిగే సీఎం సభకు మహిళలు భారీ ఎత్తున తరలిరావాలి

**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ నేత వేముల పుష్పలత ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చొప్పదండి ఎమ్మెల్యే తదితరులు హాజరవుతారని కాబట్టి నియోజకవర్గంలోని మహిళలు భారీ ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

# కార్మికుల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం

- బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం
- బీమా సౌకర్యం పై కేంద్రానిదే నిర్ణయం
- ఎంపీ అభ్యర్థి వెలిచాల, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ



**కరీంనగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
60 ఏళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల నేస్తాలుగా భావించి, కార్మిక పక్షపాతిగా నిలిచిందని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. బీడీ టేకాదారుల ఆత్మీయ సమ్మేళనం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత బీడీ టేకాదార్ సంఘం అధ్యక్షులు వెన్నమనేని సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టేకాదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే కవ్వంపల్లి, ఎంపీ అభ్యర్థి వెలిచాల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత ఇందిరమ్మ పథకం కింద అర్హులైన బీడి కార్మికులకు నివాస గృహాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇక బీమా సౌకర్యానికి సంబంధించి అది ఇన్సూరెన్స్ కంపెనీ రూల్ ప్రకారం నడుస్తుందని, తనను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్లో ఈ అంశంపై మాట్లాడి సాధించుకుందామని హామీ ఇచ్చారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ఇప్పటికే బిజెపి ప్రభుత్వం ప్రజల నడ్డి విడుస్తుందని, మళ్లీ ఒకసారి ఓట్లు అడిగి మోసం చేసేందుకు వస్తున్న బండి సెండ్ చేయకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీడీ కార్మికుల భీమా గురించి 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ఎన్నికల హామీని విస్మరించిన విషయాన్ని గుర్తుంచుకొని బోయినపల్లి వినోద్ కు డిపాజిట్ దక్కకుండా చేసే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా టెకాదారులు శాసనసభ్యులు కవ్వంపల్లి, ఎంపీ అభ్యర్థి వెలిచాలకు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీడీ టేకాదారు ఉపాధ్యక్షులు బద్దం ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

- అన్నిదారులు సింగాపురం వైపే...
- ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణవ్ ప్రణాళికలు



**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తన ప్రణాళికలను పకడ్బందీగా అమలు హుజరాబాద్ నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజార్టీని ఎంపీ అభ్యర్థికి తీసుకురావడానికి భారీ ఎత్తున చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్. అందులో భాగంగానే నియోజకవర్గంలోని పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి రాగా వారందరిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం, రామన్నపల్లి ,చెందిన బి.ఆర్.ఎస్.నాయకులు కార్యకర్తలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. ధర్మారం మాజీ సర్పంచ్ పైడిపల్లి ఆంజనేయులు గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ పొన్నం వెంకటరమణ, మేడిపల్లి శ్రీనివాస్, మేడిపల్లి శ్రీనివాస్, ఎసిసి డైరెక్టర్ పూరెల్లి భద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మారేపల్లి ఆంజనేయులు బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మరియు బీఎస్పీ జిల్లా నాయకులు అజయ్ కుమార్ జావాజీ చంద్రయ్య మాజీ వార్డు సభ్యులు మారేపల్లి రవి బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మారేపల్లి దేవేందర్ లారీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ధర్మారం, భాగ్య, పుష్ప, జమ్మికుంట వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, మేడి మహేందర్, నల్లి అశోక్, పోలు అఖిల్, కాంగ్రెస్ నాయకులు ఏ సి ఎస్ వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి తదితరు పాల్గొన్నారు.

## మెజారిటీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ



**కరీంనగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
ప్రతీ గ్రామం లో బీజేపీ కి ఎక్కువ మొత్తంలో ఓట్లు పడేలా చేసి మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని మక్తపల్లి గ్రామంలో ఆదివారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా హాజరైన జయశ్రీ మాట్లాడుతూ బూత్ ల వారిగా ఉన్నటువంటి ఓటర్ల వివరాలను కూలంకషంగా పరిశీలన చేయాలని సూచించారు. లాబార్థి సంపర్క్ అభియాన్ కు సంబందించి లబ్ధిదారులతో కలిసి ప్రధాని పంపించిన కరపత్రాలను పంపిణి చేయాలని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జడ్పీటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మావురపు సంపత్,బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలి

- ఇచ్చిన హామీలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం
- మీడియా సమావేశంలో జమ్మికుంట మహిళ కాంగ్రెస్ నేతల పిలుపు

**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
ఈ నెల 30 న జమ్మికుంట డిగ్రీ కాలేజీ మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కోరారు. ఆదివారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మహిళ నాయకులతో కలిసి వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారి జమ్మికుంటకు వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి వొడితల ప్రణవ్ నాయకత్వంలో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపునకు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థికి హుజురాబాద్ నుంచి లక్ష మెజారిటీ వచ్చే విధంగా బూత్ లెవెల్ లో నాయకులు పనిచేయాలని ప్రణవ్ సూచించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసినట్లు గుర్తు చేశారు. 6 గ్యారెంటీలలో ఎక్కువ అంశాలు మహిళలకు సంబంధించినవే ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని, 10 ఏళ్ల కాలంలో వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఉండబోదని వెల్లడించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం మహిళలు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మెజారిటీ ఎంపీ స్థానాలను హస్తం పార్టీ హస్త'గతం' చేసుకోబోతున్నట్లు జోస్యం చెప్పారు. సభకు మంత్రి పొన్నం




ప్రభాకర్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, సత్యనారాయణ తదితర కాంగ్రెస్ అతిరథ మహారథులు, చీఫ్ గెస్ట్ గా సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు రేణుక శివకుమార్ గౌడ్, బుర్ర వాణి, మాచర్ల స్వప్న, కందుల సరోజ, పెరుమాండ్ల రజిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యారణ్య ఆవాసం గురుకుల విద్యాలయం అడ్మిషన్ల కోసం బారులు



**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ విద్యారణ ఆవాస గురుకుల విద్యాలయం 2024-2025 విద్యా సంవత్సరం కాను నూతన అడ్మిషన్ల కోసమై ప్రవేశ పరీక్షకు అనేకమంది విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరవడం తో పాఠశాల ప్రాంగణం సందడితో నిండిపోయింది. జమ్మికుంట పట్టణంలో ని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం లో తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహాన్ని చూపుతూ 200 సీట్లు గల ఈ పాఠశాలలో 600 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష కొరకు ఆదివారం హాజరయ్యారు. ప్రశాంతమైన వాతావరణంలో చక్కటి విద్యాబోధన అందించే ఆవాస గురుకులంలో తమ పిల్లలు చదివితే భవిష్యత్తు బాగుంటుంది అనే నమ్మకంతో తల్లిదండ్రులు కార్పొరేట్ స్థాయి పాఠశాలలను వదిలిపెట్టి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న ఆవాసం లాంటి పాఠశాలలో తమ పిల్లలకు చదవాలనే సంకల్పంతో ప్రవేశ పరీక్ష కొరకు రావడం జరిగింది. నూతన జాతీయ విద్యా విధానంపై ప్రజల్లో ఎంతో చైతన్యం వచ్చిందని పలువురు ప్రముఖులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ విద్యారణ్య ఆవాస గురుకుల విద్యాలయం 200 సీట్ల గాను,650 మంది ప్రవేశపక్ష రాయడం, వారు కూడా కోరుట్ల,సిరిసిల్ల చొప్పదండి,జగిత్యాల, పెద్దపల్లి,సిర్పూర్ కాగజ్ నగర్ అదిలాబాద్ జిల్లాల నుండి రావడం చాలా విశేషమని పాఠశాల ప్రధాన ఆచార్యులు పోల్సాని సుధాకర్ రావు అన్నారు.

## అంబేడ్కర్ స్టేడియంలో కుక్కల బెడద

- పట్టించుకోని అధికారులు



**కరీంనగర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
రోజు ప్రొద్దున,సాయంత్రం స్థానిక అంబెడ్కర్ స్టేడియంలో వాకింగ్ కొరకు, రోజు మూడు వేల మంది వచ్చే ఈ స్టేడియంలో కుక్కల బెడుద జోరుగా వుంది. కుక్కల భయంతో ఉదయం ఎక్కువగా ఆడవారు, సినియర్ సిటిజెన్ వాకింగ్ చేయుటకు వస్తారు.కాని ఇప్పుడు అవి కరుస్తాయానే భయం తో చాల మంది ఆడవారు, మగవారు భయం గుప్పిట్లో వున్నారు. కుక్కలు ట్రాక్ పైనే ఉండడం. అవి పిల్లలు పెట్టినవి కుక్కలు వాకర్స్ ను బయపెట్టుచున్నవి, కుక్కలలో కొన్ని ఏదో వింత వ్యాదితో వున్నవి అవి పూర్తిగా క్షిణించి ట్రాక్ పై నుండి పక్కకు వెళ్లకుండా ఉండడం, వాటితో మిగితా కుక్కలు కూడ గుంపులు, గుంపులుగా నడుక దారులను ఇబ్బంది పెట్టుచున్నవి,వాకర్స్,ఆరోగ్యం కొరకు వస్తే, కుక్కలు కరుస్తాయానే భయం తో వాకర్స్ ప్రాణాన్ని గుప్పిట్లో పెట్టుకొని నడుకని కొనసాగిస్తున్నారు. వీటిని ట్రాకు పై నుండి కనీసం పంపడం కూడ స్టేడియంలో వుండే జిల్లా క్రీడా అధికారి పట్టించుకోడు,స్టేడియంలో క్రీడా అధికారి కార్యాలయం వుంది, అందులో డిఎస్డిఓ తో పాటు ఇద్దరు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉంటారు.జిల్లా క్రీడా అధికారి దృష్టికి పై విషయం.తెచ్చిన అది కార్పొరేషన్ వారిది అని తప్పించుకొని, వాకర్స్ ను ఇబ్బంది పెట్టుచున్నారు. కార్పొరేషన్ అధికారులు ఏనాడూ కూడ స్టేడియంలో ఉన్నా, అవసరాలు, అక్కడ ఉన్నా పరిస్థితి పట్టించు కొన్న, పాపన పోలేదు, ప్రతి సంవత్సరం. వేసవి శిక్షణ కు మాత్రం మేయర్, కమీషనర్ వచ్చి ప్రారంభ, ముగింపు కార్యక్రమలను ప్రారంభిస్తారు.మిగిత వేళలో పట్టించుకొన్న నాథుడే లేడు,ఈ కుక్కల బెడద నుండి సంబంధిత అధికారులు,పట్టించుకోని ఆరోగ్యం కొరకు వచ్చే వాకర్స్ పెద్దలు, మగవారు, ఆడవారు, శిక్షణ పొందే క్రీడాకారులు,వారి ప్రాణాలను కుక్కల నుండి కాపాడాలని లేకుండా చేయాలని కోరుచున్నారు.

## బీజేపీ ప్రచారానికి విశేష స్పందన



**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు జమ్మికుంట పట్టణంలోని 39 బూత్ లల్లో ఆదివారం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఎంపీగా బండి సంజయ్ ని గెలిపించాలని ప్రతి గడపకు తెలుపుతూ కార్యకర్తలు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ లు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలల్లో చేసినటువంటి అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రజలు కూడా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడం కోసం సిద్ధంగా ఉన్నారని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉందని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ముఖ్యంగా యువత నరేంద్ర మోడీ నాయకత్వం ఈ దేశానికి అవసరమని భావించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతిస్తున్నారని వారు కొనియాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జిడి మల్లేష్,పట్టణ కోఆర్డినేటర్ మంద రవీందర్ రెడ్డి జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకూర్,పల్లపు రవి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవని



## ఈ చెట్టు బంగారం కంటే తక్కువేమీ కాదు..

గోల్డెన్ షవర్ (రేల చెట్టు)బంగారు వర్ణంలో ఉండే ఈ చెట్టు పూలు చూసేందుకు కనువిందుగా ఉంటుంది. ఔషధ ప్రయోజనాలు పుష్కలంగా కలిగి ఉంటుందని ఆయుర్వేదం స్పష్టం చేస్తుంది.దీని ఆకుల నుండి మూలాల వరకు అనేక వ్యాధులకు ఆయుర్వేదంలో ఔషధంగా గోల్డెన్ షవర్‌ను ఉపయోగిస్తారు. ఈ చెట్టు వేరు, పువ్వు, ఆకు, బెరడు, అన్నీ ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. ఇది అనేక రకాలైన చర్మ వ్యాధులకు చికిత్సలో ఉపయోగిస్తారు., శరీర శక్తిని పెంచడానికి ఇది మంచిది. సోరియాసిస్‌ను నయం చేస్తుంది. సెల్ ఉపరితలాలపై పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడంలో కూడా ఇది అద్భుతంగా ఉపయోగపడుతుంది.రేల చెట్టుతో అల్సర్లు, కణితులు, గౌట్, రుమాటిజం, గుండె జబ్బులు, కామెర్లు వంటి వ్యాధులకు కూడా ఔషధంగా ఉపయోగిస్తారు. రేల కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, విషపూరిత జంతువుల కాటు వల్ల కలిగే ద్రవం, నొప్పిని తగ్గించడానికి ఉపయోగిస్తారు. ప్రేగు సంబంధిత వ్యాధులు, జ్వరం, కుష్టు వ్యాధి, మధుమేహం చికిత్సకు కూడా ఉపయోగిస్తారు. రేల చెట్టు బెరడును తురిమి పౌడర్‌గా చేసుకుని పుండ్లు, వాపు ఉన్న చోట పూయడం వల్ల ఉపశమనం లభిస్తుంది. రేల చెట్టు ఆకులను మెత్తగా నూరి మజ్జిగలో కలిపి తాగితే ఊబకాయం తగ్గుతుంది. పువ్వు కషాయం గుండెల్లో మంట, కడుపు పూతలకి కూడా మంచిదని నమ్ముతారు. పువ్వు కషాయం గుండెల్లో మంట, కడుపు పూతలకి కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. గోల్డెన్ షవర్ ట్రీ ఆకుల రసం తీసుకోవడం వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. ఇదీ కాకుండా రేల పువ్వుల వినియోగం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది .నిపుణుల అభిప్రాయం ప్రకారం, రేల ఆకులను బాగా కడిగి ఆపై దానిని మెత్తగా మిక్సీ పట్టుకుని దాని రసం తీయండి. ఈ రసాన్ని రోజూ నాల్గవ కప్పు పరిమాణంలో తీసుకోండి. ఇలా చేస్తూ క్రమంగా బ్లడ్ షుగర్ నియంత్రలో ఉంటుంది. కొంతమంది దీనిని టీ రూపంలో కూడా తీసుకుంటారు. అయితే, ఇలాంటివి తీసుకునే ముందు దయచేసి మీ వైద్యుడిని సంప్రదించండి.రేల ఆకులను చర్మ రోగాలలో ఉపయోగిస్తారు. ఇది వాపులను నొప్పులను తగ్గిస్తుంది. ఆకుల రసాన్ని గాని, ఆకులను మెత్తగా రుబ్బుకుని గాని చర్మంపై పట్టు వేస్తే చాలు. తామర, గజ్జి, అరికాళ్ళు, అరచేతులు మంటలు తగ్గుతాయి. ఈ రకమైన పట్టు వేయడం వల్ల ఉబ్బురోగం వల్ల శరీరంలో చేరిన చెడు నీటిని లాగేస్తుంది. రేల ఆకులను మెత్తగా నూరి నొప్పి గల ప్రదేశాలలో బాగా మర్ధన చేస్తే నొప్పి తగ్గుతుంది.

# మండుటెండల్లో బయటికి వెళుతున్నారా ఇ జాగ్రత్తలు తప్పనిసరి



### మండే ఎండల్లో బయటకు వెళ్లేటప్పుడు ఈ జాగ్రత్తలు తీసుకోండి

మండే ఎండలో ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టడం ప్రమాదాన్ని ఆహ్వానించినట్లే. కానీ రెక్కాడితే గానీ డొక్కాడని స్థితిలో చాలా మంది ఉంటారు. అటువంటి వారు ఎండా వాన అని తేడాలేకుండా నిరంతరం కష్టపడుతుంటారు.వారికి సెలవులు కూడా ఉండవు. రోజు వారీ కూలీలు, ఉద్యోగస్థులు వేసవిలో ఎంత కష్టమైనా బయటికి వెళ్లాల్సిందే. కానీ ఎండలో బయటికి వెళ్లాక ఆరోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి. మండుతున్న ఎండలో సన్ స్ట్రోక్ సమస్య కూడా ఎక్కువగా ఉంటుంది. నిరంతరం చెమటలు దారాపాతంగా కారిపోతుంటాయి. వేసవిలో వేయించిన ఆహారాలు, కారంతో కూడిన ఆహారాన్ని తింటే అజీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అందుకే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఎలాంటి ఆహారాలు తినాలో ఇక్కడ తెలుసుకుందాం..

ఎండలో బయటకు వెళ్లేవారు తప్పనిసరిగా తమతోపాటు ఒక నీళ్ల బాటిల్ బాటిల్ తీసుకెళ్లాలి. బస్సులో ఉన్నా, కాలినటకన వెళ్తున్నా తప్పకుండా నీళ్ల బాటిల్ తీసుకెళ్లాలి. దాహంగా లేకున్నా అప్పుడప్పుడు నీరు త్రాగాలి. నీళ్లతో పాటు వీధిలో కొబ్బరి బోండాలు కనిపిస్తే వెంటనే వాటిని సేవించండి. అలాగే పెరుగు, తాజా పండ్ల రసం వంటి శీతల పానీయాలను కూడా ఈ సీజన్‌లో చాలా ఆరోగ్యకరమైనవి.

ఈ వేసవిలో ముదురు రంగు దుస్తులను వేసుకోవడం మానుకోవాలి. లేత రంగు దుస్తులు ధరించాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం మంచిది. అలాగే, ఎండ నుంచి ముఖాన్ని రక్షించుకోవడానికి టోపీలు, సన్ గ్లాసెస్, గొడుగులను ఉపయోగించవచ్చు. ఎండ వేడి నుంచి రక్షణ పొందడానికి కాటన్ స్కార్ఫ్‌తో తల, ముఖాన్ని కవర్ చేసుకోవాలి.

**వేసవిలో టీ, కాఫీలకు దూరంగా ఉండాలి.**

ఇందులోని కెఫిన్ శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను కూడా పెంచుతుంది. శీతల పానీయాలకు కూడా దూరంగా ఉండాలి. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి సీజనల్ ఫ్రూట్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలి. పుచ్చకాయ, పైనాపిల్, దోసకాయ, పండిన బొప్పాయి వంటి వేసవి పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో నీటి కొరత కూడా తీరుతుంది. వేసవిలో బయట దొరికే నూనె-మసాలా ఆహారాన్ని తీసుకోవడం నివారించాలి. ఇంట్లో వండిన భోజనం తినాలి. తేలికపాటి భోజనం తినడం ఇంకా మంచిది. ఈ వేసవిలో ప్రొటీన్లు, ప్రాసెస్డ్ ఫుడ్ తినకపోవడమే మంచిది. అవసరమైతే పెరుగు, పాంటా రైస్, పెరుగు అన్నం, పప్పు వంటి ఆహారాలు తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవం ఉండేలా చూసుకోవాలి.

# బాడీకి కొవ్వు మంచిదే..



ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిలో కనిపిస్తుంది.. అన్ని రోగాలకు ముఖ్య కారణం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడమే కారణమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే.. శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్ కనిపిస్తుంది.. -మంచి కొలెస్ట్రాల్.. చెడు కొలెస్ట్రాల్ అని కూడా పిలుస్తారు. ఎందుకంటే అధిక మొత్తంలో హెచ్‌డిఎల్ అంటే.. మంచి కొలెస్ట్రాల్ గుండెను వ్యాధుల నుండి దూరంగా ఉంచడానికి పనిచేస్తుంది.. ఎల్‌డిఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్ గుండెపోటు, స్ట్రోక్ మానిఫోల్డ్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అటువంటి పరిస్థితిలో పోషకాహార నిపుణులు.. ఆహారంలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. కొన్ని ఆహారాలను చేర్చడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. హెచ్‌డిఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిని వ్యాయామంతో మాత్రమే కాకుండా ఆహారాల సహాయంతో కూడా పెంచవచ్చని చెప్పారు.

చియా విత్తనాలు: చియా విత్తనాలు మొక్కల ఆధారిత ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ఇతర ఆరోగ్యకరమైన పోషకాలకు మంచి మూలం. అటువంటి పరిస్థితిలో, చియా విత్తనాలను ఆహారంలో చేర్చడం వల్ల ఎల్‌డిఎల్ స్థాయిలు, రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.

బార్లీ: నమలగలిగే తృణధాన్యాలు బీటా గ్లూకాన్‌ను పెంచుతాయి. ఇది కరిగే ఫైబర్, ఇది ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను పెంచడానికి పనిచేస్తుంది.

వాల్నట్ : వాల్‌నట్స్‌లో ప్రధానంగా ఒమేగా-3 కొవ్వులు ఉంటాయి. ఇది ఒక రకమైన మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్, ఇది గుండెను వ్యాధి నుండి రక్షించడానికి పనిచేస్తుంది. దీన్ని తినడం వల్ల హెచ్‌డిఎల్ అంటే మంచి కొలెస్ట్రాల్ స్థాయి కూడా పెరుగుతుంది.

సోయాబీన్: మాంసం వలె శాఖాహారంగా సోయాబీన్‌లో అసంతృప్త కొవ్వు, ఫైబర్, ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది మాత్రమే కాదు, సోయాలో ఉండే ఐసోఫ్లేవోన్లు స్థాయిలను పెంచుతాయి. ఫైటో ఈస్ట్రోజెన్లు స్థాయిలు, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడం ద్వారా మీ లిపిడ్ ప్రొఫైల్‌ను మెరుగుపరుస్తాయి.

# డ్రై స్కిన్ కారణంగా వయసు కన్నా ముందుగానే వృద్ధాప్యం..!



వృద్ధాప్యం అనేది మన జీవితంలో ఒక ప్రక్రియ. దాని నుండి మనం తప్పించుకోలేం. వయసు పెరుగుతున్న కొద్దీ మన జీవితంలో ఎన్నో అనుభవాలను ఎదుర్కొంటాం. అలాగే వృద్ధాప్యం కూడా జీవితంలోకి ప్రవేశిస్తుంది.ఎందుకంటే శరీరానికి వయసు పెరిగే కొద్దీ దాని వైద్యం ప్రక్రియ మందగిస్తుంది. పెరుగుతున్న వయస్సు ప్రభావం మన చర్మంపై మొదట కనిపిస్తుంది. దాదాపు ప్రతి వ్యక్తిలో 30 ఏళ్ల తర్వాత వృద్ధాప్య సంకేతాలు కనిపించడం ప్రారంభిస్తాయి. కానీ కొంతమందిలో దాని సంకేతాలు కాలం కన్నా ముందే కనిపించడం ప్రారంభిస్తాయి. అంటే వారి వయసు కన్నా ముందే వృద్ధాప్యం సంభవిస్తుంది. వయసు పెరిగే కొద్దీ వృద్ధాప్యంలో ఎలా కనిపిస్తామో అలాం టి సంకేతాలే వీరిలో కూడా కనిపిస్తాయి. నిజానికి వయసు పెరిగే కొద్దీ చర్మం మీద దాని ప్రభావం మొదట కనిపిస్తుంది. వయసు పెరిగే కొద్దీ చర్మంపై గీతలు, ముడతలు రావడం మొదలవుతాయి. దీనితో పాటు పెరుగుతున్న వయస్సుతో, చర్మం బిగుతు కూడా తగ్గుతుంది. చర్మం రంగు నల్లగా మారడం ప్రారంభమవుతుంది. ఇది మీ అందాన్ని తగ్గిస్తుంది. కానీ అందుకు చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చు. దీని కోసం స్థిరమైన చర్మ సంరక్షణ జీవనశైలిని అనుసరించాలి. ఇది చర్మం త్వరగా పొడిబారకుండా చేస్తుంది. వయసు పెరగడం వల్ల చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మంలో తేమను నిర్వహించే సైకిల్ మన చర్మంలో ఉంది. ఈ సైకిల్‌లో లోపం ప్రారంభమైనప్పుడు చర్మం నిర్జలీకరణం చెందడం ప్రారంభిస్తుంది. అదే సమయంలో పెరుగుతున్న వయస్సు కారణంగా కూడా మార్పు సంభవిస్తుంది. దీని కారణంగా చర్మం వదులుగా మారుతుంది.

-ఎల్లప్పుడూ చర్మాన్ని తేమగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. అందుకు తగినంత నీరు తీసుకోవాలి

-శరీరంలో పోషకాహార లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-స్కిన్ మైక్రోబయోమ్‌ను బలోపేతం చేసుకోవాలి

# రిజిస్ట్రేషన్ కాని ప్లాట్లకూ రుణాలిస్తారా?



సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోవడం ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి కల. తమ ఆదాయానికి అనుగుణంగా ఇల్లు, ఫ్లాట్ ను సమకూర్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. ముఖ్యంగా ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు చేయడానికి హోమ్ లోన్ల పై ఆధారపడతారు.ప్రతినెలా వాయిదాల రూపంలో ఈఎంఐలు కట్టేలా రుణాలను తీసుకుంటారు. రిజిస్ట్రేషన్ అయిన ఫ్లాట్లకు అన్ని బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. కానీ అన్ రిజిస్టర్డ్ ఫ్లాట్లకు రుణాలు ఇస్తారా? వాటిని కోనుగోలు చేస్తే కలిగే ఇబ్బందులు వస్తాయా? వాటిపై లోన్లు కావాలంటే ఏం చేయాలి? పూర్తి వివరాలు తెలుసుకుందాం రండి..

**అన్ రిజిస్టర్డ్ ఆస్తులతో ఇబ్బందులు..**

ప్రభుత్వానికి సంబంధించిన స్థానిక ఆస్తి రిజిస్ట్రీల కింద అధికారికంగా నమోదు చేయబడని వాటినే అన్ రిజిస్టర్డ్ ఆస్తులు అంటారు. వాటి నిర్మాణం పూర్తి కాకపోవడం, పత్రాల పని ఇంకా పురోగతిలో ఉండడం, ఆస్తిని నమోదు చేయడానికి యజమాని ఇష్టపడకపోవడం తదితర అంశాలు దానికి కారణం కావచ్చు. ఏదిఏమైనా ఆస్తి రిజిస్ట్రేషన్ అనేది కేవలం చట్టపరమైన అవసరం మాత్రమే కాదు. దాని యజమాని ప్రామాణికతను కూడా తెలియజేస్తుంది. ఆ ఆస్తిపై వివాదాలు, పునఃవిక్రయంలో ఇబ్బందులు కూడా కారణమవుతాయి.

**చట్టబద్ధమైన పత్రాలు అవసరం..**

హోమ్ లోన్లను మంజూరు చేసే బ్యాంకులు, ఇతర రుణదాతలు చట్టబద్ధంగా డాక్యుమెంట్లు కలిగిన ఆస్తులపై రుణాలను మంజూరు చేస్తాయి. ఎందుకంటే రుణం ఇచ్చేటప్పుడు వారు ప్రాథమికంగా నిర్ధారించుకునే అంశం అదే. లేకపోతే ఆర్థిక నష్టాలతో పాటు చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆస్తికి సంబంధించి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు వారు మంజూరు చేసిన రుణానికి భద్రతగా ఉంటాయి.

**నిబంధనల ఉల్లంఘన..**

సాధారణంగా బ్యాంకులు రిస్క్‌తో కూడుకున్న అన్ రిజిస్టర్డ్ ఆస్తులపై రుణాలు మంజూరు చేయవు. రిజిస్ట్రేషన్ కాలేదంటే దానికి వెనుక ఏవో పెద్ద కారణాలు ఉండే అవకాశం ఉంది. నిర్మాణ చట్టాలను, నిబంధనలను ఉల్లంఘించారా, అక్రమ నిర్మాణమా, దానిపై చట్టపరమైన వివాదాల ఉన్నాయా అనే అంశాలు తెరపైకివస్తాయి. రియల్ ఎస్టేట్ రంగంలో నిపుణులు మొట్ట మొదటిగా పరిశీలించే అంశం ఆ ఆస్తికి సంబంధించిన చట్టబద్దత.

**ఆరా తీయడం చాలా ముఖ్యం..**

అన్ రిజిస్టర్డ్ ఆస్తుల భద్రతపై వివిధ ఆందోళనల కారణంగా వాటిపై రుణాలు ఇవ్వడానికి రుణదాతలు ఇష్టపడరు. అందువల్ల హోమ్ లోన్ తీసుకునేవారు ముందుగా తాము కొనుగోలు చేయాలనుకునే ఫ్లాట్ ను ఎందుకు రిజిస్టర్ చేయలేదో పరిశీలించాలి. ముఖ్యంగా వివాదాలు, న్యాయపరమైన చిక్కులు ఉన్నాయో ఆరా తీయాలి.

**అన్ రిజిస్టర్డ్ ఫ్లాట్లకూ రుణాలు..**

రిజిస్టర్ చేయని ఫ్లాట్‌పై హోమ్ లోన్ పొందడం అసాధ్యమని చెప్పలేం. ఎందుకంటే కొన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్ బీఎఫ్ సీలు), ప్రైవేట్ ఫైనాన్షియర్‌లు అటువంటి ఆస్తులపై రుణాలను అందించే అవకాశం కూడా ఉంది. కానీ రిస్క్ కారణంగా వారు అధిక వడ్డీ రేట్లను వసూలు చేస్తారు. ఏది ఏమైనా రిజిస్టర్డ్ ఆస్తులను కొనుగోలు చేయడానికి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడమే శ్రేయస్కరం. అవి ఆస్తి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా గృహ రుణం మంజూరు చేయవు. మీరు అందించిన దరఖాస్తును కూడా అంగీకరించవు. హోమ్ లోన్ ప్రాసెసింగ్ కు అవసరమైన మొదటి పత్రం కూడా అదే.

నిపుణులను సంప్రదించాలి..

అన్ రిజిస్టర్డ్ ఫ్లాట్‌పై గృహ రుణాలను ఎన్ బీఎఫ్ సీలు, ప్రైవేట్ ఫైనాన్షియర్లు అందించే వీలున్నప్పటికీ, నిపుణులు దానిని సిఫారసు చేయరు. అటువంటి ఆస్తిని కొనుగోలు చేసేముందు రియల్ ఎస్టేట్ న్యాయవాది, ఆర్థిక సలహాదారుని సంప్రదించడం చాలా అవసరం. వాటివల్ల కలిగే నష్టాలు, చిక్కులను అర్థం చేసుకోవడం మంచిది.

# ఇల్లు కట్టుకునే వారికి కేంద్రం గుడ్ న్యూస్



సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి కల. ఈ కలను నెరవేర్చుకోవాలని పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణులు కూడా అనుకుంటూ ఉంటారు. ఇలా ఇల్లు కట్టుకునే వారికి కొన్ని ప్రత్యేక పథకాల ద్వారా ప్రభుత్వాలు సాయం చేస్తూ ఉంటాయి.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం కింద ఇల్లు కట్టుకునే వారికి సాయం చేస్తుందని చాలా మందికి తెలియదు. ఇటీవల కేంద్రం తన ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పరిధిని, పరిమాణాన్ని విస్తరించాలని యోచిస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి ఇప్పుడు దుకాణదారులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారు కూడా ఈ పథకం పరిధిలోకి వస్తారని తెలుస్తుంది. ఇది కేంద్ర ప్రభుత్వం 'అందరికీ హౌసింగ్' మిషన్‌లో భాగమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం గురించి వివరాలను తెలుసుకుందాం

గృహ రుణ సబ్సిడీని ఇంటి ధర, పరిమాణానికి బెంచ్‌మార్క్ చేయడాన్ని ప్రభుత్వం పరిగణించే అవకాశాలు ఉన్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన దేశంలోని పౌరులందరికీ గృహాలను అందించడానికి 2015లో ప్రారంభించారు. క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీమ్ (సీఎల్ఎస్ఎస్) కింద రుణాలపై లబ్ధిదారులు సబ్సిడీని పొందారు. పీఎంఏవై మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులను మూడు వర్గాలుగా విభజించారు . ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా బలహీనమైన విభాగం), ఎల్ఐజీ ??(తక్కువ ఆదాయ సమూహం), ఎంఐజీ (మధ్య ఆదాయ సమూహం)గా వర్గీకరించారు. హౌసింగ్ ఫర్ ఆల్ కోసం అసలు గడువు మార్చి 2022 ముగియగా అనంతరం డిసెంబర్ 2024 వరకు పొడిగించారు.కేంద్ర బడ్జెట్ 2024లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పీఎంఏవై కోసం 66% ఖర్చును రూ.79,000 కోట్లకు పెంచుతున్నట్లు ప్రకటించారు. సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో కోవిడ్ కారణంగా సవాళ్లు ఉన్నప్పటికీ పీటం ఆవాస్ యోజన (గ్రామీన్) అమలు కొనసాగిందని, మూడు కోట్ల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవడానికి దగ్గరగా ఉన్నామని స్పష్టం చేశారు. కుటుంబాల సంఖ్య పెరగడం వల్ల ఉత్పన్నమయ్యే అవసరాలను తీర్చడానికి వచ్చే ఐదేళ్లలో మరో రెండు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు.

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన రకాలు**

కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాన్ని రెండు రకాలుగా విభజించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ మరియు పీఎం ఆవాస్ యోజన రూరల్

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్**

ఈ కార్యక్రమం ద్వారా దేశంలోని 4,000 పట్టణాలు, నగరాల్లోని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఈడబ్ల్యూఎస్, ఎల్ఐజీ, ఎంఐజీ వంటి వర్గాలపై దృష్టి సారిస్తారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి పట్టణ ప్రాంతాల్లో సమగ్ర కవరేజీపై కేంద్రం దృష్టి సారిస్తోంది.

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన రూరల్**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పౌరులందరికీ ఇళ్లను అందించడమే కేంద్రం లక్ష్యం. ఈ పథకం ఖర్చు భాగస్వామ్య నమూనాపై ఆధారపడి ఉంటుంది. లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించడానికయ్యే ఖర్చులను కేంద్రం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటాయి. ఖర్చులను పంచుకునే నిష్పత్తి మైదాన ప్రాంతాలకు 60:40, ఈశాన్య మరియు కొండ ప్రాంతాలకు 90:10గా ఉంటుంది.

# మార్కెట్

### రూ.1074కే జ్యోతిర్లింగాల టూర్ ప్యాకేజ్



ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో చాలా మంది కుటుంబంతో పాటు టూర్లకు వెళ్లాలని ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. ఒకవేళ మీరు ఈ వేసవి సెలవుల్లో ఏడు జ్యోతిర్లింగాలను సందర్శించాలనుకుంటే మీ కోసం ఐఆర్‌సీటీసీ ఒక గొప్ప టూర్ ప్యాకేజీని లాంచ్ చేస్తోంది.ఈ ప్యాకేజీలో ఏడు జ్యోతిర్లింగ దర్శన యాత్రను ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ యోగా నగరి రిషికేష్ రైల్వే స్టేషన్ నుండి భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా నిర్వహిస్తోంది. ఈ యాత్రలో ఓంకారేశ్వర్, మహాకాళేశ్వర్, సోమనాథ్, భెంట్ ద్వారక, ద్వారకాధీష్ ఆలయం, నాగేశ్వర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, భీమాశంకర్ జ్యోతిర్లింగ దర్శనాలు ఉంటాయి. ఈ ఈ టూర్ ప్యాకేజీ 22 మే 2024 నుంచి 2 జూన్ 2024 వరకు 11 రాత్రులు, 12 రోజులు ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీ గురించి వివరాలను తెలుసుకుందాం.

భారత్ గౌరవ్ రైలులో ఈ ప్రయాణంలో పర్యాటకులకు ఓంకారేశ్వర్, మహాకాళేశ్వర్, సోమనాథ్, భెంట్ ద్వారక, ద్వారకాధీష్ ఆలయం, నాగేశ్వర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్ భీమశంకర్ జ్యోతిర్లింగాల దర్శనం చేసుకోవచ్చు. తరగతుల వారీగా, ఈ రైలులోని మొత్తం బెర్త్‌ల సంఖ్య 767, ఇందులో 2 ఏసీలో మొత్తం 49 సీట్లు, 3 ఏసీలో మొత్తం 70 సీట్లు, స్లీపర్ కోచ్‌లో మొత్తం 648 సీట్లు సీట్లు ఉన్నాయి. ప్రయాణీకులు ఈ రైలును రిషికేశ్, హరిద్వార్, మొరాదాబాద్, బరేలీ, షాజహాన్‌పూర్, హర్దోయ్, లక్నో, కాన్పూర్, ఒరాయ్, వీరాంగన లక్ష్మీబాయి, లలిత్‌పూర్ నుంచి ఎక్కవచ్చు. ఈ ప్యాకేజీలో 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ తరగతి ప్రయాణం, అల్పాహారం, శాఖాహార భోజనం, రాత్రి భోజనం, ఏసీ/నాన్ ఏసీ బస్సుల ద్వారా స్థానిక సందర్శనా స్థలాలు ఉన్నాయి.

**ఛార్జీలు ఇలా**

ఎకానమీ క్లాస్‌లో (స్లీపర్ క్లాస్) కలిసి ఉండే ప్యాకేజీ ధర రూ. 22150. అలాగే ఒక్కో చిన్నారికి (5-11 సంవత్సరాలు) ప్యాకేజీ ధర రూ. 20800. స్లీపర్ క్లాస్ రైలు ప్రయాణం, డబుల్/ట్రిపుల్‌లో నాన్-ఏసీ హోటళ్లలో బస చేయడం, మల్టీ-షేర్, నాన్-ఏసీ ట్రాన్స్‌పోర్ట్‌లో నాన్-ఏసీ హోటల్ రూమ్‌లు వంటి సదుపాయాలు ఉంటాయి.స్టాండర్డ్ క్లాస్ (3ఏసీ క్లాస్)లో కలిసి ఉండే ఒకరికి/ఇద్దరు/ముగ్గురికి ప్యాకేజీ ధర రూ. 36700, ఒక్కో చిన్నారికి (5-11 సంవత్సరాలు) ప్యాకేజీ ధర రూ.35150గా ఉంది. 3 ఏసీ క్లాస్ రైలు ప్రయాణం, డబుల్/ట్రిపుల్‌లో ఏసీ హోటళ్లలో బస చేయడం, డబుల్/ట్రిపుల్, నాన్-ఏసీ ట్రాన్స్‌పోర్ట్‌లో నాన్-ఏసీ హోటల్ రూమ్‌లు ఉంటాయి.కంఫర్ట్ క్లాస్ (2ఏసీ క్లాస్)లో ఒకరికి/ఇద్దరు/ముగ్గురు కలిసి ఉండే ప్యాకేజీ ధర రూ. 48600, ఒక్కో చిన్నారికి (5-11 సంవత్సరాలు) ప్యాకేజీ ధర రూ.46700గా ఉంది. 2 ఏసీ క్లాస్ రైలు ప్రయాణం, డబుల్/ట్రిపుల్‌లో ఏసీ హోటళ్లలో బస చేయడం, డబుల్/ట్రిపుల్, ఏసీ హోటల్ గదుల్లో బస వంటి సదుపాయాలు ఉంటాయి.

# మంచిర్యాల పట్టణంలో అడుగంటి పోతున్న భూగర్భ జలాలు

**మంచిర్యాల్ టౌన్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
మంచిర్యాల పట్టణంలో వేల సంఖ్యలో జనాభా నివాసం ఉంటున్న పరిస్థితి, ప్రతి వ్యక్తికి మౌలిక అవసరాలు తీరడం ముఖ్య అవసరం. మానవుని మౌలిక అవసరాలను తీర్చడం నీరు ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. ప్రతి వ్యక్తికి నీరు చాలా అవసరం. మంచిర్యాల పట్టణం జిల్లాగా ఏర్పడిన నాటి నుండి వేరే జిల్లాల నుండి బదిలీపై వచ్చిన అధికారులు సైతం వారి విధుల నిమిత్తం మంచిర్యాల పట్టణంలోని నివాసం ఎక్కువ శాతం నివాసం ఉంటున్నారు. వర్షాకాలంలో కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో సతమతమయ్యే పరిస్థితి ఏర్పడే మంచిర్యాల పట్టణం ప్రస్తుత వేసవికాలం వాతావరణ ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో అట్లాగే భూగర్భ జలాల శాతం అడుగంటడంతో వివిధ కాలనీలలో నీటి కొరత సమస్య ఏర్పడింది. పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో గల ఇస్లాంపుర కాలనీలో అలాగే బస్టాండ్ వెనుక వైపు ఉన్న జన్మభూమి నగర్ జాఫర్ నగర్ లో నెలకొన్న అపార్ట్మెంట్లు మరియు గృహాలలో నివసించే ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు సమాచారం.
వారు మున్సిపాలిటీ నుండి వచ్చే త్రాగునీరుతో వారి అవసరాలు తీర్చుకుంటున్నారు, అంతేకాకుండా మార్కెట్ ఏరియాలో సైతం వివిధ షాపింగ్ కాంప్లెక్స్ హోటల్లో ఇతర షాపులో యజమాని సిబ్బంది వారు వేయించిన బోర్లలో భూగర్భ జలాలు వేసవికాలంలో నీరు అడుగంటి పోవడంతో వీరికి నీటి అసౌకర్యం కలుగుతుంది. దీంతో వీరు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు, ఐబి చౌరస్తా సమీపంలో గల నివాసం గల కాలనీలలో చింతపండు వాడ,రెడ్డి కాలనీ, రామ్ నగర్ ప్రజలు సైతం గోదావరి అతి దగ్గర ఉన్న వీరు కూడా నీటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీరికి మంచిర్యాల పట్టణం పురపాలక సంఘం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదంట, ప్రజలు నీరు లభించక మున్సిపాలిటీ సిబ్బందిని సంప్రదించగా వారు ప్రజలను 500 రూపాయలు చెల్లించామని మేము వాటర్ ట్యాంకర్ ను మీకు పంపిస్తామని చెప్పున్నట్టు సమాచారం.
ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారు. కాలక్రమమైన భూగర్భ జిల్లాలు అడుగంటి పోతున్న మాట వాస్తవం అని అంగీకరించాక తప్పట్లేదు, కానీ ప్రజలు వారి గృహాలలో మరియు అపార్ట్మెంట్లలో నీటి ఇంకుడు గుంతలు త్రవ్వించుకోవాల్సిన అవసరం ఉండగా కొంతమంది వాటిని విస్మరిస్తున్నారు. దీనివలన నీటి కొరత ఏర్పడుతున్నది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు భూగర్భ జల నిపుణుల యొక్క సూచనలతో ముందుకు వెళుతూ ప్రజలను సమన్వయ పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సిర్పూర్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలం విజయనగరం సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2004-05 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో సమ్మేళనం నిర్వహించారు. వారి పూర్వ స్మృతులను గుర్తు చేసుకుంటూ సందడి చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని సభాముఖంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువలతో, పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలతో వారికున్న అనుబంధాన్ని పంచుకున్నారు. తోటి విద్యార్థుల పట్ల వారికున్న అనుబంధాన్ని ఉపాధ్యాయ సమక్షంలో పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి విందు భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ జేమ్స్, మారయ్య, ఫాదర్లు సీజో, టోమ్, ఉపాధ్యాయులు సిస్టర్ ఆలిస్, ఇందిరా దేవి, టీ. శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాస్ గౌడ్, జె.సురేష్, గన్ శ్యామ్, వేరోనికా, ఎస్. శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం న్యూస్)**
క్రీడాకారులు క్రీడలలో తమ క్రీడా స్ఫూర్తిని చాటాలని ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వి డిగ్రీ కళాశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ మీట్ 20 24 ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓటమి నుండి స్ఫూర్తి పొంది ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులు తమ ప్రతిభకు పదును పెట్టాలని అన్నారు. అనంతరం అండర్ 14 ,16 ,18, 20 సంవత్సరాల బాలబాలికలు, స్రి, పురుషుల రన్నింగ్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి ,గడ్డం వెంకటేశ్వర్లు ,హనుమంతరావు, తోట శ్యామ్, మల్లేష్, బాబా, కిరణ్ కుమార్ ,శ్రీనివాస్, ఇతరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎస్ ఆర్ నగర్ గ్రామం నుంచి ముచ్చర్ల స్టాలిన్, ఎస్ కె హాజీఫ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది, బాలాజీనగర్ గ్రామం నుంచి పురాణం రవి ఆధ్వర్యంలో సుమారు 50 బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలను హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని,రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని, వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు**
ఎస్కే హఫీజ్, శసుషిద్దీన్, ఎం డి అబ్బులా, రవి కుమార్, గోవింద వెంకట స్వామి, రఘుపతి, మాలకుమ్మరి రమేష్, అమ్మీర్ పాషా,



సయ్యద్ రబ్బానీ, ఖదీర్, మక్తాయిర్, అంజి, చింటూ, ప్రేమలత, శైలజ రాజేశ్వరి, స్వరూప, రాజమ్మ తో పాటు సుమారు 200 మంది పార్టీ లో చేరినారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఎస్ కె జావేద్, పైసా మహేష్, పులిచేరి రాధాకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవే కాకా వెంకటస్వామి కుటుంబసభ్యుల లక్ష్యం

- రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని అంబెడ్కర్ కాలనీలో,మంచిర్యాలలోని బైపాస్ రోడ్డులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కార్మిక గర్జన సభ,ఆశీర్వాద సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షి,మంత్రి శ్రీధర్ బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సురేఖ.ఎమ్మెల్యే లు వివేక్,గడ్డం వినోద్,విజయ రమణారావు,మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ లు పాల్గొన్నారు.ముందుగా ఇందారం చౌరస్తా నుండి కార్,బైక్ ర్యాలీ గా బయలుదేరి సభకు చేరుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు వారికి ఘన స్వాగతం



పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ఇన్చార్జి మాట్లాడుతు గడ్డం వంశి సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాడని అలాంటి యువకుడిని పార్లమెంటు పంపిస్తే నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు.కాకా కుటుంబానికి సేవ తప్ప దనర్జనే అనే పదమే తెలియదని అన్నారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నూతన క్వాలిటీ హోటల్ ప్రారంభోత్సవం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
సూర్యాపేట పట్టణం ఎంజీ రోడ్డు మిఠాయి పొట్లం ఆవరణలో నూతన క్వాలిటీ హోటల్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ తో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహిస్తూ వినియోగదారుల అభిరుచి మేరకు నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు, కోటగిరి సంతోష్ ,శ్యామల సందీప్, మున్సిపల్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, కోటగిరి రాధాకృష్ణ, సాంబశివరావు, డాక్టర్ రామ్మూర్తి, తోట శ్యాంప్రసాద్ ,పెద్దిరెడ్డి గణేష్, ఇతరులు పాల్గొన్నారు.

## ఉచిత అంబలి పంపిణీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం ట్రస్టు ప్రధాన కార్యదర్శి కొక్కిరాల సత్యపాల్ రావు నేతృత్వంలో ఆదివారం ప్రారంభించారు.మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని మంచిర్యాల ఐబి చౌరస్తా,బస్టాండ్ ముందు,కూరగాయల మార్కెట్ ఏరియాల్లో ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్టు సెక్రటరి మాట్లాడుతూ వేసవికాలంలో చలివేంద్రాలతో పాటు అంబలి కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.ట్రస్టు ద్వారా సేవా



కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సేవలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి రుక్మిణి,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# మోడీ పాలనకు చరమగీతం పాడాలి

- నియంత కెసిఆర్ లాగా మోడీ ని కూడా ఇంటికి పంపాలి
- మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి..

**మిర్యాలగూడ, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
దేశంలో మోడీ పాలనకు చరమ గీతం పాడాలని కాంగ్రెస్ మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభ రోడ్ షో లలో అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ లతో కలిసి ప్రచార సభలో మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి దేశ ప్రజాస్వామ్యాన్ని హరించే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని ఇది దేశానికి చాలా నష్టమని, రాష్ట్రంలో నియంత కేసీఆర్ ను దింపిన విధంగా దేశంలో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని దించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున నల్గొండ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న తన కుమారుడు రఘువీర్ రెడ్డిని ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన ప్రజలను కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశ ఎన్నికల చరిత్రలోనే నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజారిటీని బహుమతిగా ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ నల్గొండ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి కుదురు రఘువీర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్రానికే 40 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన చరిత్ర ఉన్న కుందూరు జానారెడ్డి తనయుడుగా రఘువీర్ రెడ్డి బరిలో దిగారని, ఆయన వారసత్వంగా రఘువీర్ రెడ్డిని కూడా ఆదరించి ఎంపీ నియోజకవర్గ అభివృద్ధికి కూడా సహకరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తనను పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ముందుగా మండల కేంద్రం లోని మహిషాసుర మర్ధిని దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య



యాదవ్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, దామరచర్ల ఎంపిపి నందిని రవితేజ, మండల పార్టీ అధ్యక్షుడు అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల పార్టీ అధ్యక్షులు బాలు నాయక్, గాజుల శ్రీనివాస్, నాయకులు కూరాకుల చిన్న రామయ్య, మాజీ జెడ్పీటిసి కూరాకుల మంగమ్మ, గాలం ఎంకన్న, బంటు గిరి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లానంపడం కార్యక్రమం కోసం సమావేశం

**మంచిర్యాల్ టౌన్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
మంచిర్యాల పట్టణంలోని సమీపంలో గల పాత మంచిర్యాల గ్రామంలోని శ్రీ రామాలయం శివాలయం దేవస్థానం ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో ఊరు ఎల్లపు కొలుపు (ఎల్లానంపడం) అనే కార్యక్రమం నిర్వహించడం కోసం పాత మంచిర్యాల గ్రామంలోని అన్ని కులస్తుల పెద్దలను మరియు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని కొలుపు నిర్వహణ ముఖ్య పాత్ర నిర్వహించే పూజారి పంబాల లక్ష్మణ్ అలాగే ఇతర కార్యక్రమాలను నిర్వహించే చాకలి వారిని అట్లాగే వాటిలో కమ్మరికుమ్మరి కులస్తుల్ని మరియు తెలంగాణ అసలు సిసలైన వాయిద్యం డప్పుచప్పులను వినిపించే మాదిగ అన్నలతో సైతం చర్చించి పాత మంచిర్యాల గ్రామంలో యొక్క ప్రజల బాగుండాలని నిర్వహించదలచిన కొలుపు లో భాగంగా గ్రామ పెద్దలు మంచిర్యాల పురపాలక సంఘం మాజీ చైర్మన్ పెంట రాజయ్య కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తూముల నరేష్, మమతా సూపర్ బజార్ మార్కెట్ చైర్మన్ ఎర్రం తిరుపతి, ఆలయ కమిటీ సభ్యుడు వడ్నాల రవీందర్, మాల సంఘం కుల పెద్దలు కరెంటు రాజేశం, ఇతర కులాల పెద్దలు కుంటల శంకర్, శ్రీనివాస్, మరియు ప్రజలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం కొలుపు నిర్వహణ కోసం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ పెద్దలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన స్వామి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు దంపతులకు టిపిసిసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాతరి స్వామి ఆదివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వారి దాంపత్యం జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.ఆ దంపతులు ఎప్పుడు పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తు పేద ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తు,భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**చౌటుప్పల్, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
చౌటుప్పల పుర వ్యాప్తంగా మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆరుగురు కౌన్సిలర్లు ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగినది. కౌన్సిలర్లు ఎండీ బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, శ్రీమతి బత్తుల రాజ్యలక్ష్మి, బండమీద మల్లేష్, శ్రీమతి బొడిగె అరుణ బాలకృష్ణా, సుల్తాన్ రాజు బి ఆర్ ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడురి వెంకట్ రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,మొగుధాల రమేష్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైద్యం కోసం వస్తే ప్రాణమే పోయింది

- కీర్తి సాయి హాస్పిటల్లో గర్భిణీ మృతి
- కుటుంబసభ్యుల ఆందోళన



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్)**
తీవ్ర రక్తస్రావం అవుతుందని వైద్యం కోసం వచ్చిన గర్భిణీ ఆస్పత్రిలో మృతి చెందింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం వెలుగు చూసింది. నిజామాబాద్ రూరల్ మండలం కాలూరు గ్రామానికి చెందిన కంఠం స్రవంతి (35) నాలుగు నెలల గర్భిణీ. శనివారం జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లొ గల కీర్తి సాయి హాస్పిటల్ కూ వైద్యం కోసం వచ్చింది. రక్తస్రావం అవుతుందని వైద్యం కోసం చేరిన స్రవంతిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున కంఠం స్రవంతి మృతి చెందింది. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ విషయంపై స్పందించేందుకు వైద్యులు నిరాకరించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
29 ఏప్రిల్ 2024
www.ninadam.co.in

## ముత్తారం ఏఈ ప్రణవ్‌పై
# ఈఈ డిఈకి ఫిర్యాదు



**మంథని ఏప్రిల్ 28 (నినాదం న్యూస్):** మంథని నియోజకవర్గం లోని ముత్తారం మండలంలో విధులు నిర్వర్తిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్ మిషన్ భగీరథ నల్లా కలెక్షన్ ఇవ్వాలంటే రోడ్ పగలకొట్టాలి మెయిన్ రోడ్డుకు దూరం కాబట్టి పైప్లు కావాలని 2000 రూపాయలు తీస్కొని గత సంవత్సరాల కాలం నుండి నల్లా కలెక్షన్ అడిగితే సీసీ రోడ్ చీల్చితే నీ మీద నామీద కేసు అవుతుందని నల్లా వేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్న ఏఈ ప్రణవ్ పై శాఖ పరమైన చర్యలు చేపడుతూ నాకు నల్ల కలెక్షన్ ఇస్తూ ఏఈ ప్రణవ్ సస్పెండ్ చేయాలని ఈఈ పెద్దపల్లి డిఈ మంథని కి పిర్యాదు చేసినట్లు బీజేపీ నాయకులు తీర్థలా కొమురెల్లి డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వండి
# వెలిచాలను గెలిపించండి

**డోర్ టు డోర్ ప్రచారంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి**



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** నగరంలోని యాభై ఎడవ డివిజన్ లో సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు.విద్యానగర్ లోని ఓటర్లను కలుసుకొని బండి సంజయ్ కుమార్ కు కార్పొరేటర్ గా రాజకీయ జీవితం ప్రసాదించిన యాభై ఎడవ డివిజన్ ను కూడా అభివృద్ధి చేయలేక పోయాడని ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని నరేందర్ రెడ్డి కోరారు.గత ఇరవై సంవత్సాలుగా బిజెపి పార్టీకి కార్పొరేటర్ లుగా గెలిపించినప్పటికీ ఎక్కడ వేసినగొంగలి అక్కడే ఉందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు మామిడి సత్యనారాయణ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఎజ్రా,అస్తపురం రమేష్,ఊరడి లత,మహాలక్ష్మి,తిరుమల,రజితా రెడ్డి,కిరణ్ రెడ్డి, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు తయారు చేసిన నేతను.. మీకోసం ఎందాకైనా పోరాడతా..

- మీ కోసం, ధర్మరక్షణ కోసం ఎన్నోసార్లు జైలుకు పోయిన
- కరీంనగర్ పార్లమెంట్ కోసం రూ.12 వేల కోట్లు తెచ్చిన
- మీకోసం చేయాల్సిన సేవ ఎంతో ఉంది
- ఎల్ఐసీ ఏజెంట్ల సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యలు



**కరీంనగర్, ఏప్రిల్ 28(నినాదం న్యూస్):** నేను మీరు తయారు చేసిన నాయకుడిని నేను. మీ కోసం కరీంనగర్ టవర్ సర్కిల్, కమాన్ వద్ద కొట్లాడిన. మీరు గెలిపిస్తే ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రజల పక్షాన హైదరాబాద్ లో కొట్లాడిన. రాష్ట్రమంతా తిరిగిన అన్ని వర్గాల పక్షాన పోరాడిన. ప్రజలను రాచి రంపాన పెడుతున్న కేసీఆర్ ను ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు గుంజుకొచ్చిన. కేసీఆర్ గద్దె దించే దాకా పోరాటం చేసిన. అదే సమయంలో ఎంపీగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లు నిధులు తీసుకొచ్చిన. ఇది మాత్రమే సరిపోదు... నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కోసం చేయాల్సింది ఎంతో ఉంది. మీకోసం ఎందాకైనా పోరాడతా"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గణేష్ నగర్ లో ఎల్ఐసీ భవన్ లో ఎల్ఐసీ కరీంనగర్ డివిజన్ ఏజెంట్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, గట్ల అంజయ్య, రాజయ్య, ప్రభాకర్ రావు, రంగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,ఎంపీగా ఐదేళ్లలో నేను ఎంతో అభివృద్ధి చేసిన. వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. రెండేళ్ల కాలం కరోనా మహమ్మారితో వృధా అయినా మిగిలిన మూడేళ్లు ఎంతో కష్టపడ్డా. ప్రజా సమస్యలపై పోరాడిన. ఏనాడు రెస్ట్ తీసుకోలే. రాత్రింబవళ్లు ప్రజల కోసం కష్టపడిన. కుటుంబానికి దూరమైన. కార్పొరేటర్ గా ఉన్నప్పుడే 7 సార్లు జైలుకు పోయిన. దేశం కోసం, ధర్మరక్షణ కోసం పోరాడిన. ఎంపీకాకముందే జనం కోసం పోరాడిన. బీజేపీ కార్యకర్తగా చెప్పుకోవడం నాకు చాలా గర్వంగా ఉంది. సామాన్య కార్యకర్తగా ఉన్న నాకు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ గా, కార్పొరేటర్ గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించడంతోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం కల్పించింది. అంత గొప్ప పార్టీకి నేను రుణపడి ఉన్నా. నన్ను ఈస్థాయికి తీసుకొచ్చిన మీరు తయారు చేసిన నాయకుడిని నేను. కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద కొట్లాడిన. కమాన్ వద్ద కొట్లాడిన. హైదరాబాద్ లో కొట్లాడిన. రాష్ట్రమంతా పోరాడిన. మీ సమస్యలు పరిష్కారం చేసే బాధ్యత నాది. ఎల్ఐసీ ఏజెంట్ల ఫెడరేషన్ భవన్ కు ట్రాన్స్ ఫార్మర్ ఇప్పించడంతోపాటు ఎంపీ లాడ్స్ నిధులతో ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ భవనాలకు సౌకర్యాలు కల్పించే బాధ్యత నాది. ఎంపీగా ఐదేళ్లలో నేను ఎంతో అభివృద్ధి చేసిన. వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత నాది. ఆ సమస్యలను పరిష్కరించేదాకా కొట్లాడే బాధ్యత కూడ నేను తీసుకుంటా. నేను అభివృద్ధి కోసం నిరంతరం మాట్లాడుతున్నా పట్టించుకోకుండా మతోన్మాది ముద్ర వేస్తున్నారు. నేను ఏ మతానికి వ్యతిరేకం కాదు నా హిందూ మతాన్ని కించపరిస్తే మాత్రం నేను ఊరుకునే వ్యక్తిని కాదు. కొన్ని పార్టీలు సెక్యులర్ ముసుగులో చేస్తున్న అరాచకాలను అడ్డుకుంటా. బీజేపీ లేకపోతే హిందువు అని చెప్పుకునే పరిస్థితి కూడా లేదు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎల్ఐసీ ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారించే బాధ్యత నాది. ఎల్ఐసీ ఏజెంట్ల ఫెడరేషన్ భవన్ కు ట్రాన్స్ ఫార్మర్ ఇప్పించడంతోపాటు ఎంపీ లాడ్స్ నిధులతో ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ భవనాలకు సౌకర్యాలు కల్పించే బాధ్యత నాదన్నారు.

## ఘనంగా చాణక్య డిగ్రీ కళాశాల
# వార్షికోత్సవ వేడుకలు

**జమ్మికుంట ఏప్రిల్ 28:(నినాదం న్యూస్):** ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ దప్పేట విజయ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దప్పేట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్,శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ, కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ ,అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన వాసాల నిరోషా రామస్వామి

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

**జమ్మికుంట, ఏప్రిల్ 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం తనుగుల ఎంపిటిసి బీఎస్పీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వాసాల నిరోషా రామస్వామి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని కండ్లు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వెంకట్. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు తన సాయి శక్తుల పని చేస్తానని రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కష్టపడి పని చేస్తామని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసిన జమ్మికుంట మండల అధ్యక్షుడు పంచల దిలీప్ గౌడ్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్ జిల్లా కార్యదర్శి పుల్లాల నరేష్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు మేక మల్ల వెంకటేష్ మండల ముఖ్య నాయకులు సమీళ్ల సురేందర్ లద్దునూరి మధు కాసుల పవన్ శనిగరపు కుమార్ తో పాటు తనుగుల టిఆర్ఎస్ పార్టీ నుండి జక్కే రాజేష్ తదితరులు ఉన్నారు.



సినిమా నినాదం



## ఆధ్యాత్మిక బాట పట్టిన
# అందాల భామ సంయుక్త

భీమ్లానాయక్ తో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది సంయుక్త మీనన్. పవన్ కళ్యాణ్, రానా హీరోలుగా నటించిన ఈ లో రానాకు జోడిగా నటించి మెప్పించింది సంయుక్త మీనన్.భీమ్లానాయక్ తో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది సంయుక్త మీనన్. పవన్ కళ్యాణ్, రానా హీరోలుగా నటించిన ఈ లో రానాకు జోడిగా నటించి మెప్పించింది సంయుక్త మీనన్. అలాగే సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన విరూపాక్ష తో మరో హిట్ అందుకుంది. ఇంకా హ్యాట్రిక్ హిట్ అందుకున్న ఈ బ్యూటీ తమిళ్ స్టార్ హీరో ధనుష్ తో కలిసి నటించింది. సార్ లో హీరోయిన్ గా చేసింది. ఈ కూడా సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తర్వాత డెవిల్ అనే చేసింది. ఈ ఫ్లాప్ అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఆధ్యాత్మిక బాటలోకి అడుగు పెట్టింది. సంయుక్త ఓ పురాతన ఆలయాన్ని సందర్శించింది. అక్కడ దిగిన కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది .

# సత్యభామ...

కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న సత్యభామ. మే 17న విడుదల కానుంది. ఈ నుంచి కళ్లారా అనే పాటను విడుదల చేశారు మేకర్స్. శ్రేయ ఘోషల్ ఈ పాటను ఆలపించారు. కాజల్, నవీన్‌చంద్ర మీద తెరకెక్కించారు ఈ పాటని.





## బిజీబిజీగా
# రష్మిక..

అల్లుఅర్జున్ పుష్పతో పాన్ ఇండియా హీరోయిన్‌గా మారిపోయింది రష్మిక మందన్నా. ఇక ఇటీవలే బాలీవుడ్ చాక్లెట్ బాయ్ రణ్ బీర్ కపూర్ తో కలిసి నటించిన యానిమల్ కూడా సూపర్ హిట్‌గా నిలిచింది.దీంతో అటు సౌత్ లోనూ, ఇటు నార్త్ లోనూ రష్మిక పేరు మార్మోగిపోతోంది. ఇటీవలే బాలీవుడ్ చాక్లెట్ బాయ్ రణ్ బీర్ కపూర్ తో కలిసి నటించిన యానిమల్ కూడా సూపర్ హిట్ గా నిలిచింది. దీంతో అటు సౌత్ లోనూ, ఇటు నార్త్ లోనూ రష్మిక పేరు మార్మోగిపోతోంది.

## షాహిద్ అంటే
# మృణాల్‌కి..

అభిమాన నటుడిని కొట్టడం అత్యంత ఇబ్బందికరమైన సిట్యువేషన్ అని అన్నారు నటి మృణాల్ ఠాకూర్. షాహిద్ అంటే మృణాల్‌కి విపరీతమైన అభిమానమట. వారిద్దరూ కలిసి హిందీ జెర్సీలో నటించారు. అందులో ఓ సన్నివేశంలో అతన్ని కొట్టాల్సి వచ్చిందట. అయితే తాను కొట్టలేకపోయానని, ఆ షాట్‌ని చిత్రీకరించడానికి మూడు గంటలు పట్టిందని అన్నారు మృణాల్. అమీర్‌ఖాన్ నటించిన 'తారే జమీన్ పర్' ని సినీ ప్రియులు అంత తేలిగ్గా మర్చిపోలేరు. అభిమాన నటుడిని కొట్టడం అత్యంత ఇబ్బందికరమైన సిట్యువేషన్ అని అన్నారు నటి మృణాల్ ఠాకూర్. షాహిద్ అంటే మృణాల్‌కి విపరీతమైన అభిమానమట. వారిద్దరూ కలిసి హిందీ జెర్సీలో నటించారు. అందులో ఓ సన్నివేశంలో అతన్ని కొట్టాల్సి వచ్చిందట. అయితే తాను కొట్టలేకపోయానని, ఆ షాట్‌ని చిత్రీకరించడానికి మూడు గంటలు పట్టిందని అన్నారు మృణాల్.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741